అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :235 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 01 - మార్చి - 2026

## విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం

అంతర్జాతీయ విమాన సర్వీసులకు ప్రత్యామ్నాయ మార్గాల సూచన

దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో హై అలర్ట్

విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటున్న పౌర విమానయాన శాఖ

విమాన షెడ్యూల్ మార్పులపై ప్రయాణికులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు

అమరావతి : ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ శనివారం భారీ సైనిక చర్యను ప్రారంభించిన నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. పశ్చిమ ఆసియాలో (మిడిల్ ఈస్ట్) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, అంతర్జాతీయ సర్వీసులు నడిపే అన్ని భారతీయ విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేస్తూ, మిగతా..2లో

## మద్యం కేసుతో భారాస రాజకీయంగా నష్టపోయింది



### కోర్టు తీర్పుతో కవితకు న్యాయం జరిగింది కేటీఆర్

హైదరాబాద్: దిల్లీ మద్యం కేసుతో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా నష్టపోయింది మాత్రం భారాస పార్టీయేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. కవితకు కోర్టులో ఈ రోజు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసుపై కోర్టు తీర్పు నేపథ్యంలో.. శుక్రవారం 'ఎక్స్'లో కేటీఆర్ స్పందించారు. "మద్యం కుంభకోణం.. అనే సాకుతో దిల్లీలో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఆ కేసు కారణంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా నష్టపోయింది మాత్రం భారాసనే. ఇదేవిధంగా మా నాయకులపై నమోదైన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే తేలిపోతుంది. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది



2

★ తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలు

★ తన పనితీరు చూసి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలన్న వీహెచ్

★ పార్టీలో పనిచేసే వారికి పదవులు దక్కుతాయని రేవంత్ రెడ్డి అన్నారన్న వీహెచ్

★ మొదటి నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని వెల్లడి

హైదరాబాద్: తనకు రాజ్యసభ అవకాశం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ అధిష్ఠానం మీద పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు అన్నారు.

## శారదాపీఠం భూములపై
# సీఎం రేవంత్ కీలక నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలోని శారదాపీఠం భూముల అంశానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశించారు. అదే సమయంలో జలమండలికి భూ కేటాయింపులు రద్దు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ క్రమంలోనే నిర్మాణాల తాజా స్థితిని తెలియజేయనందుకు అధికారులపై రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.



**బీఆర్ఎస్ ధ్వజం**

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు...
# రాష్ట్ర, దేశ నిర్మాణం

● మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్న మంత్రి

● రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడి

● విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న మంత్రి



2లో

## విశ్వగురువుపై అమెరికా అంచనాకు వచ్చేసింది'- పాక్‌కు ట్రంప్ మద్దతుపై కాంగ్రెస్ విమర్శలు



2

★ ఏకపక్ష ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కారు తల ఊపింది

★ భారత్ ఆర్థిక దౌత్యం ఫెయిలైన పర్యవసానమిది భారత్‌కు ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు

★ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్

## రైతులను నాశనం చేస్తున్న భారత్ ,
# అమెరికా ఒప్పందం

❖ వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా నాలుగు నెలలు నిలిచిన ఒప్పందం

❖ 15 నిమిషాల్లో ఎలా పూర్తయింది- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్న



2లో

ఢిల్లి : భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్ లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.

అకస్మాత్తుగా ఎలా కుదిరింది: రాహుల్

వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

**బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని వెల్లడి**

❖ కాకినాడ ఘటన దురదృష్టకరమన్న ప్రధాని మోదీ

❖ గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం ప్రకటన

❖ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "కాకినాడ జిల్లాలోని మిగతా..2లో

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం



2

★ మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్

★ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి

★ పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి

## రేవంత్ రెడ్డి నిర్ణయంపై
# హరీశ్ రావు ప్రశంసలు



● శారదాపీఠంకు కేటాయించిన భూములు పీఠానికే చెందేలా సీఎం ఆదేశాలు

● ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమన్న ముఖ్యమంత్రి

● రేవంత్ రెడ్డికి అమ్మారు ఇప్పటికైనా సరైన బుద్ధి ప్రసాదించారన్న హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు. అదే సమయంలో, ఎలాంటి స్పష్టమైన ప్రజాప్రయోజన ప్రతిపాదిక లేకుండా పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ నామినేషన్ పద్ధతిలో మీ అల్లుడి అనుయాయులకి హెచ్‌ఎండీఏ ద్వారా కేటాయించిన 17 ఎకరాల భూమి సంగతి ఏమిటని హరీశ్ రావు ముఖ్యమంత్రిని నిలదీశారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం
# తీసుకువస్తాం



★ ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలపై మంత్రి లోకేష్ సమీక్ష

★ ఏయూని ప్రపంచస్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడమే లక్ష్యం

★ మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకు పూర్వ విద్యార్థులతో వేడుకలు

★ యూనివర్సిటీ వందేళ్ల విజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం

మొదటి పేజి తరువాయి

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం

అమరావతి : కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్లు చోటుచేసుకుంటున్నట్లు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు.

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

బాణసంచా కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు మరియు వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సాయాన్ని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు.

## నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు... రాష్ట్ర, దేశ నిర్మాణం

హైదరాబాద్: నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదని, అది రాష్ట్ర, దేశ నిర్మాణమని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ అండ్ జనరల్ కౌన్సిల్ మీటింగ్-2025-26 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అభివృద్ధికి నిర్మాణ రంగం కీలకమని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి, బడ్జెట్ కేటాయిస్తాయి, ప్రాజెక్టులను ప్రకటిస్తాయని కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మాత్రం బిల్డర్లేనని అన్నారు. బిల్డర్లు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయని, వంతెనలు దూరాన్ని తగ్గిస్తాయని అన్నారు. బిల్డర్లు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయని అన్నారు. అందుకే నిర్మాణ రంగం అంటే తన వరకు కేవలం కాంట్రాక్టు కాదని, దేశ, రాష్ట్ర నిర్మాణమని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి పునాది మౌలిక వసతులేనని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రోడ్లు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదని, చుట్టుపక్కల జిల్లాల్లో అభివృద్ధికి మార్గాలు వేస్తుందని అన్నారు. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది

తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండగా, వాటి కోసం పలువురు రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో వీహెచ్ కూడా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పార్టీలో తన పనితీరును చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికే పదవులు దక్కుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వికారాబాద్‌లో జరిగిన డీసీసీ శిక్షణ తరగతుల్లో చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు వరకు పార్టీ కోసం పనిచేస్తూనే ఉన్నానని, అందుకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. పార్టీ కోసం తన పోరాట సామర్థ్యాలను చూసి అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అందరికంటే ఎక్కువగా తనమీద కేసులు నమోదయ్యాయని అన్నారు. అయినప్పటికీ తాను భయపడటం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక సిపాయిగా, గాంధీ కుటుంబానికి విధేయుడిగా పనిచేస్తున్నానని అన్నారు. తనకు రాజ్యసభ అవకాశంపై పలువురు కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. తనకు ఫోన్లు చేసే వారికి ఒక విషయం చెప్పదలుచుకున్నానని, మన పని మనం చేసుకుంటూ వెళదామని అన్నారు. మిగిలినది అధిష్ఠానానికి వదిలివేద్దామని వ్యాఖ్యానించారు. జీవితంలో ఎవరికీ అన్యాయం చేయని తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తనకు రెండుసార్లు అన్యాయం జరిగినా పార్టీ జెండా మోస్తూనే ఉన్నానని తెలిపారు. తనకు అవకాశం ఇవ్వాలని మల్లికార్జున ఖర్గేను కలిసినట్లు తెలిపారు. అవకాశం ఇవ్వాలని సోనియా గాంధీకి కూడా లేఖ రాసినట్లు తెలిపారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని అన్నారు. ఈసారి ఈ బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు జాతీయ రాజకీయాల్లో చాలా పరిచయాలు ఉన్నాయని తెలిపారు. తాను ఢిల్లీలో ఉంటే మిగతా పార్టీలు, రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

## విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు

ఆయా దేశాల ఎయిర్ స్పేస్ అడ్వైజరీలు, నోటీస్ టు ఎయిర్‌మెన్ హెచ్చరికలను నిరంతరం గమనించాలని సూచించింది. మిడిల్ ఈస్ట్ గగనతలంలో ఆంక్షలు అమల్లోకి రావడంతో, అవసరమైన చోట విమానాలను దారి మళ్లించాలని (రీ-రూటింగ్), గ్లోబల్ సేఫ్టీ ప్రోటోకాల్స్ పాటించాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా , డీజీసీఏ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను అలర్ట్ చేశారు. విమానాల దారి మళ్లింపు, అత్యవసర ల్యాండింగ్‌లు జరిగితే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఇమ్మిగ్రేషన్, ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు సూచించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం విదేశాంగ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.మరోవైపు, విమాన రాకపోకల్లో జాప్యం లేదా మార్పులు ఉంటే వెంటనే ప్రయాణికులకు తెలియజేయాలని విమానయాన సంస్థలను ఆదేశించారు. ప్రయాణికులు కూడా తమ ప్రయాణానికి ముందు ఎయిర్‌లైన్స్‌తో సంప్రదించి, తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

## మద్యం కేసుతో భారాస రాజకీయంగా నష్టపోయింది




కాంగ్రెస్, భాజపాలు చేసే బాధ్యతారహితమైన ఆరోపణలను మనం చూశాం. సత్యం గెలిచే వరకూ... ఈ అసత్యాలే ప్రచారంలో ఉన్నాయి. అసత్య, కుట్రపూరిత కేసులను, ఆరోపణలను వివిధ మాధ్యమాల ద్వారా మరింత పెద్దవి చేసి.. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, మా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తూ సాక్ష్యాల కంటే ఆరోపణలకే ప్రాధాన్యమిస్తూ.. న్యాయ ప్రక్రియ కంటే మీడియా కథనాలే మిన్న అనే ధోరణి ఈ నవభారతంలో అలవాటుగా మారిపోయింది. కానీ, చివరికి న్యాయమే గెలుస్తుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కడిగిన ముత్యంలా తీర్పు ఉంటుందని భారాస అధినేత కేసీఆర్ ఆనాడే చెప్పారని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు.. కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని తెలిపారు.

## బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు - ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఉపముఖ్యమంత్రి : కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామంలోని బాణాసంచా పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంలో పలువురు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారన్నారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు పవన్ ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షణ చేపట్టి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాలని దిశానిర్దేశం చేయలని పవన్ సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం పెరవలి నుండి హుటాహుటిన కాకినాడ వేట్లపాలెం బయల్దేరి వెళ్లారు. మృతుల కుటుంబాలకు లోకేశ్ భరోసా : కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం అన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో పేలుడు ఘటనలో కార్మికులు మృతి పట్ల హోం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి హుటాహుటిన వేట్లపాలెంలో పేలుడు ఘటన స్థలానికి హోం మంత్రి బయలుదేరారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి వివరాలను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. ఘటనపై మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి : కాకినాడ జిల్లా వెట్లపాలెంలో బాణా సంచా పేలుడు ఘటనపై మంత్రులు అచ్చెన్నాయుడు, సుభాష్, సత్యకుమార్, నారాయణలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, డిఎంఈ, డిఎంహెచ్ఓ లకు సత్య కుమార్ ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని సంఘటన స్థలానికి వెంటనే పంపాలని తెలిపారు. అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే సహాయక చర్యలు వేగవంతం చేయాలని, అగ్నిమాపక సిబ్బంది , రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని సుభాష్ సూచించారు. మంటల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయాన్ని వెంటనే అందిస్తామని కార్మిక శాఖ మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

మొదటి పేజి తరువాయి



అమరావతి : చారిత్రక నేపథ్యం కలిగిన ఆంధ్ర యూనివర్సిటీకి (ఏయూ) పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా, కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీకి దశాబ్దాల ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థగా, 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'గా తీర్చిదిద్దేందుకు ఈ శతాబ్ది ఉత్సవాలు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు నెల రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులను (అల్యూమిని) విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. వారి అనుభవాలు, విజయాలు ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో ఏయూ ఘన చరిత్ర ప్రతిబింబించేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనికోసం నియమించిన వివిధ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. మీడియా పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్నంగా రూపొందించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేవలం యూనివర్సిటీకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ప్రజలను, విద్యార్థులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేయాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులతో వివిధ అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించడంతో పాటు, యూనివర్సిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే వందేళ్ల విజన్‌కు తగిన 'యాక్షన్ ప్లాన్'ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో భాగంగా వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వర్సిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ఏప్రిల్ 26న జరిగే శతాబ్ది స్థాపన దినోత్సవ అజెండాను మంత్రికి వివరించారు. అనుబంధ కళాశాలలను కూడా ఉత్సవాల్లో కలుపుకుని వెళతామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యూనివర్సిటీతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగం చేయాలని, దీనిద్వారా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు (విజిబిలిటీ) తీసుకురావాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ ఒక అద్భుత అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులను నాశనం చేస్తున్న భారత్ , అమెరికా ఒప్పందం

మొదటి పేజి తరువాయి

ఆరోపించారు రాహుల్ గాంధీ. "పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?" అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.

### ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!

మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్-అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.

### ఆధారపడేలా చేయదా

డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్ ఎక్స్ లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు. అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!

ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే



సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

## విశ్వగురువుపై అమెరికా అంచనాకు వచ్చేసింది'- పాక్‌కు ట్రంప్ మద్దతుపై కాంగ్రెస్ విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : అఫ్గానిస్థాన్‌తో యుద్ధం చేస్తున్న పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తి మద్దతును ప్రకటించడం అనేది ప్రధాని మోదీ కౌగిలింతల దౌత్యానికి (హగ్లోమసీ) భారీ ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. స్వయం ప్రకటిత విశ్వగురువుపై అమెరికా పూర్తి అంచనాకు వచ్చిందంటూ పరోక్షంగా ప్రధాని మోదీపై విమర్శలు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇంఛార్జి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. ఒక వ్యక్తి (పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్) చేసిన వ్యాఖ్యల వల్లే 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిందని, ఇప్పుడు మళ్లీ అదే వ్యక్తిని ఆకాశానికి ఎత్తుతూ ప్రెసిడెంట్ ట్రంప్ వ్యాఖ్యలు చేయడం ఆందోళనకరమని ఆయన తెలిపారు. పాక్‌కు ఈవిధంగా అమెరికా మద్దతు లభిస్తుండటం అనేది, భారత సర్కారు హగ్లోమసీ విఫలమైందని నిరూపిస్తోందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.

### డొనాల్డ్ ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు

"భారతదేశ వ్యూహాత్మక దౌత్యానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస షాక్‌లు ఇస్తున్నారు. ఆయన పదేపదే పాకిస్థాన్‌కు మద్దతును ప్రకటిస్తున్నారు. పాక్‌కు వంతపాడుతూ వ్యాఖ్యలను చేస్తున్నారు. భారత్, పాకిస్థాన్‌లను ఒకేగాటన కట్టి మాట్లాడేందుకు ట్రంప్ యత్నిస్తున్నారు. భారత ప్రధాని మోదీ తన పరిచయాలు, ప్రభావంతో అవార్డులను పొందొచ్చు కానీ, వాస్తవమేంటో అందరికీ తెలిసిపోయింది. స్వయం ప్రకటిత విశ్వగురువుపై ప్రపంచం అసలు అంచనాకు వచ్చేసింది. ప్రత్యేకించి అమెరికా, ఈవిషయంలో ఫుల్ క్లారిటీకి వచ్చింది" అని జైరాం రమేశ్ కామెంట్స్ చేశారు.

### ఏకపక్ష ట్రేడ్ డీల్‌కు మోదీ సర్కారు తల ఊపింది

"అమెరికాతో భారత ప్రభుత్వం ఆర్థిక దౌత్యం కూడా తీవ్రంగా విఫలమైంది. అందుకే ఏకపక్షంగా అమెరికా డిసైడ్ చేసిన వాణిజ్య ఒప్పందానికి మోదీ సర్కారు తల ఊపాల్సి వచ్చింది. ఇందులో అమెరికాకు భారత్ పెద్దపెద్ద హామీలను ఇచ్చింది. ప్రత్యేకించి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటామని మోదీ సర్కారు మాట ఇచ్చింది. ఇక ఇదే సమయంలో భారత్ నుంచి వస్తు,సేవలను దిగుమతి చేసుకునే విషయంలో అమెరికా అరకొర హామీలనే ఇచ్చింది. ఈ ట్రేడ్ డీల్ ఖరారైన మరుసటి రోజే, భారత్ నుంచి అమెరికాకు వెళ్లిన సోలార్ మాడ్యూల్స్‌పై అమెరికా ఏకంగా 125.87 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది" అని జైరాం రమేశ్ ఆరోపించారు.

### పాక్‌పై ట్రంప్ తాజా ప్రశంసలివీ

గురువారం (ఫిబ్రవరి 26) రాత్రి నుంచి పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ మధ్య జరుగుతున్న భీకర సైనిక ఘర్షణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు మీరు ప్రయత్నిస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పకుండా ఈ యుద్ధాన్ని ఆపేందుకు ట్రై చేస్తానన్నారు. కానీ తాను పాకిస్థాన్ పక్షాన నిలుస్తానని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు గొప్ప ప్రధానమంత్రి, గొప్ప ఆర్మీ చీఫ్ ఉన్నారని ట్రంప్ కొనియాడారు. వాళ్లిద్దరినీ తాను నిజంగా గౌరవిస్తానని తేల్చి చెప్పారు. పాక్‌లో షెహబాజ్ షరీఫ్, ఆసిమ్ మునీర్ చాలా బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు.

### పాకిస్థాన్ వ్యా అఫ్గానిస్థాన్ వార్

ఫిబ్రవరి 22న అఫ్గానిస్థాన్‌లోని నాన్ గర్హర్, పక్‌టీకా ప్రావిన్స్‌లపై పాక్ వైమానిక దాడులు చేసింది. దీంతో ప్రతీకారం తీర్చుకుంటామని అప్పట్లో అఫ్గానిస్థాన్ సైన్యం ప్రకటించింది. చెప్పినట్టుగానే, ఫిబ్రవరి 26న (గురువారం) రాత్రి తాలిబన్ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. 19 పాక్ ఆర్మీ పోస్టులను దహనం చేసి, 55 మంది పాక్ సైనికులను హతమార్చామని తాలిబన్లు ప్రకటించారు. ఈ ఎటాక్‌కు తక్షణ స్పందనగా గురువారం అర్ధరాత్రి అఫ్గానిస్థాన్‌లోని కాబూల్, కాందహార్, పక్టియాలలోని తాలిబన్ సైనిక స్థావరాలపై బాంబు దాడులు చేసింది. ఈ దాడుల్లో 133 మంది తాలిబన్లు హతం కాగా, 200 మందికి గాయాలయ్యాయని పాక్ వెల్లడించింది.

## ఇరాన్ పై దాడులు- పశ్చిమాసియా గగనతలం మూసివేత- అన్ని విమాన సర్వీసులు రద్దు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా రణరంగాన్ని తలపిస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసేశాయి. ఫలితంగా మిడిల్ ఈస్ట్ గుండా వెళ్లే అన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మిస్సైళ్లతో విరుచుకపడుతున్నాయి. మరోవైపు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ రాకెట్ల వర్షం కురిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతంలో విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు.

భారతీయ విమానయాన సంస్థలపై ప్రభావం

ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల ప్రభావం భారతీయ విమానయాన సంస్థలపై పడింది. మధ్యప్రాచ్య దేశాలకు నడిచే అన్ని సర్వీసులను శనివారం అర్ధరాత్రి వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. "ఇరాన్, మధ్యప్రాచ్య గగనతలంలో విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో అటువేపు వెళ్లే, వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం" అని ఇండిగో ట్వీట్ చేసింది. దీంతో దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్-ఖైమా నగరాలకు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమాసియా వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎయిర్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్ (టెల్ అవీవ్) వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం గాలిలో ఉండగానే భద్రతా కారణాల దృష్ట్యా వెనక్కి మళ్లింది. దీన్ని ముంబైలో సురక్షితంగా పైలెట్లు ల్యాడ్ చేశారు. బోయింగ్ 777 విమానం గాలిలో సుమారు ఐదు గంటల పాటు ప్రయాణించింది. సౌదీ అరేబియా గగనతలంలో ఉన్న సమయంలో, ఇజ్రాయెల్ ఎయిర్‌స్పేస్ మూతపడటంతో పైలట్లు విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా విచారం వ్యక్తం చేసింది. గగనతలాల మూసివేత కారణంగా అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కూడా వెల్లడించింది.

విదేశీ సర్వీసులు

ఖతార్ ఎయిర్‌వేస్ తమ గగనతలం మూసివేత వల్ల దోహాకు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేసింది. దుబాయ్ కేంద్రంగా నడిచే పలు సర్వీసులు నిలిచిపోయాయని, ప్రయాణికులు తమ విమాన స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవాలని ఎమిరేట్స్ సూచించింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. ఇరాక్ మీదుగా వెళ్లే మార్గాన్ని మళ్లించడం వల్ల భారత్, మాల్దీవులు, రియాద్, దుబాయ్ వెళ్లే విమాన ప్రయాణ సమయం మరింత పెరుగుతుందని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో దారి మళ్లించడానికి వీలుగా విమానాల్లో అదనపు ఇంధనాన్ని నింపుతున్నట్లు పేర్కొంది.డచ్ విమానయాన సంస్థ కేఎల్ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు




**విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిపారు పట్టణంలో ఉన్నటువంటి కొంతమంది టైలర్స్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం టైలర్స్ను ఆదుకోవాలని సబ్సిడీతో కూడుకున్నటువంటి రుణాలు ప్రోత్సహిస్తూ టైలర్స్ వృత్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేనివారికి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు,పున్న వెంకటేష్, గడ్డం బిక్షమయ్య, కదారి బలరాం,పాత్లావత్ లక్ష్మణ్ నాయక్,టైలర్స్ తదితరులు పాల్గొన్నారు

# దర్జీల బతుకులు దినంగా మారాయి

ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి.

ఇబ్రహీంపట్నంలో ఘనంగా అంతర్జాతీయ దర్జీల దినోత్సవం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దర్జీల దినోత్సవం (టైలర్స్ డే) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సిఐ. మహేందర్ రెడ్డి, ఎస్ ఐ. చందర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... బట్టను ఒక అందమైన ఆకృతిగా మార్చి మన అందాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడే వ్యక్తి దర్జీ అని ప్రస్తుతం మార్కెట్ లో అన్ని చేతివృత్తులకు డిమాండ్ తగ్గి పని లేకుండా పోయిందని, రెడీమేట్ వస్తువులు వచ్చినప్పటినుండి దర్జీలకు పని లేకుండా పోయి దర్జీల జీవనాధారం కూడా కష్టతరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం సభ్యులు జి.విఠలయ్య, టీ.శంకరయ్య, ఆర్.కుమార్, ఆర్. సురేష్, ఎం.బసప్ప, పి.నాగరాజు, ఎం.నాగేశ్వర్, జి.అశోక్, కె.వెంకటేష్, టి.అనిల్, జి.కృష్ణ, జి.శ్రీధర్, జి.వెంకటేష్, పి.నరేందర్, ఎం.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

పిల్లలు సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన




**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామం ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు అనేక రకాల సైన్స్ ప్రాజెక్ట్స్ తయారు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను పనితీరును వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ భారతీయ ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ 28 ఫిబ్రవరి 1928 రోజు రామన్ ఎఫెక్ట్ కనిపెట్టి మన భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తం చేశాడు దానికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ రోజున జాతీయ సైన్స్ దినోత్సవశీ జరుపుకోవడం జరుగుతుందన్నారు పిల్లలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప సైంటిస్టులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కూన సంపత్, ఉపాధ్యాయులు మంజుల,రమ్య,సమత,సంధ్య,శైలజ,సుస్మిత,రాధిక,జరీనా బేగం,షాజహాన,చాందిని మాలిక్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

# వనంవారి కృష్ణాపురం గ్రామానికే గర్వకారణం" ఏటుకూరి "





**విజేత ముదిగొండ :** ఆర్.ఎం.పీ డాక్టర్గా ప్రజలకు అపార సేవలందించిన మహనీయుడు ఏటుకూరి మునేశ్వరావు పెద్ద కర్మ శనివారం రోజున జరిగింది . గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు కష్టపడి, సేవాభావం, మానవత్వం, నిబద్ధతతో పనిచేసిన మహోన్నత వ్యక్తిని కోల్పోవడం సమాజానికి అపూర్వమైన లోటు. ఆయన అందించిన వైద్య సేవలు, చేసిన సహాయాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసాయి. గ్రామానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మ శాంతి కోసం ఫ్రీజర్ను విరాళంగా అందించడం జరిగింది.

**ఈ సందర్భంగా వారి కుమార్తె భావోద్వేగంగా మాట్లాడుతూ**

"మా నాన్నగారైన మునేశ్వర రావు ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచించే మహోన్నత వ్యక్తి. ఎల్ఐసి క్లబ్ సభ్యుడిగా అనేకమందికి ఉపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నీరుకొండ ఉషారాణి తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు ఆయన లేని లోటు మా కుటుంబానికి తీరని లోటు. మా నాన్నగారు ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా ప్రార్థిద్దాం.

# దాట్ల హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం, ప్రపంచ టైలర్స్ డే వేడుకలు








లిసైన్స్ మనిషి జీవితం లో ఒక భాగం,హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య

**విజేత ఖమ్మం ప్రతినిధి :** దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం,, టైలర్స్ డే, అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సైన్స్ దినోత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న మన దేశంలో సైన్స్ డే అని జరుపుకుంటారు. భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త,సర్.సివి.రామన్.జన్మదినం సందర్భంగా జరుపుకుంటారు. సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలలో ఉన్న విషయం మాత్రమే కాదు.మన రోజువారి జీవితంలో,ప్రతి అడుగులో సైన్స్ ఉంది.విద్యుత్,మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు,వైద్యం,రవాణా, ఇవన్నీ సైన్స్ వల్లే సాధ్యమయ్యాయి.సైన్స్ మనకు ప్రశ్నించడం నేర్పుతుంది. ఎందుకు? ఎలా? అనే ఆలోచనలే శాస్త్రీయ దృక్పథానికి పునాదని, మీలో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా పరిశోధన చేయాలని,కొత్త విషయాలు తెలుసుకోవాలని అన్నారు.హైడ్రాలిక్ జెసిబి,డి.సి.మోటార్, వర్కింగ్ మోడల్, రెస్పిరేటరీ సిస్టం. హార్ట్ ఫంక్షన్ మోడల్,కెమికల్ ఫ్యాక్టరీ, రూమ్ టెంపరేచర్ కంట్రోలర్, బజ్జీ వైర్ గేమ్,ఇలా పిల్లలతో ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేయించిన భౌతిక శాస్త్రం టీచర్ గుర్రం స్వప్న, బయాలాజీ ఉపాధ్యాయులు కొత్తపల్లి రమేష్ కు, అభినందనలు తెలిపారు.అలాగే ఈనాటి మరో దినోత్సవం టైలర్స్ డే గురించి మాట్లాడుతూ. అమెరికన్ పౌరుడు మరియు కుట్టు యంత్రాల ఆవిష్కర్త "సర్ విలియం ఏలియస్ పోవే "జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.టైలర్స్ అంటే కేవలం బట్టలు కుట్టే వ్యక్తి మాత్రమే కాదు.అతను ఒక కళాకారుడు, సృజన శీలి, మన ఆలోచనలు అభిరుచులను వ్యక్తిత్వాన్ని బట్టల రూపంలో అందంగా తీర్చిదిద్దేవ్యక్తి. క్రాఫ్ట్ మరియు టైలర్ టీచర్ మాధవిజాంగియా, జుబ్బా,పెట్టీకోట్, టాప్, శారీలంగా, బ్లౌజ్, యూనిఫాంఫ్రాక్, ఫ్రాక్, దిండుగలేబు, ,మొదలగు అలంకరణ వర్క్ మోడల్స్ పిల్లలచే తయారు చేయించడం చాలా బాగుంది. మాధవి మేడం గార్కి అభినందనలు.తెలుపుతూ అలాంటి .వర్క్ కళాఖండాలను తయారు చేయించడం, పిల్లలతో మమేకం కావడం, మేడం కే చెల్లుతుంది అని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలోను, సైన్స్ బొమ్మలు ముగ్గుల రూపంలో వేసి తమ ప్రతిభ చాటారు. తమ ప్రతిభ సాటిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, స్వప్న, రమేష్, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఖమ్మం త్రీ టౌన్ బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ







మోడీ పాలనలో దేశానికి ప్రమాదం,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే బాధ్యత కమ్యూనిస్టులదే.

బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా త్రీ టౌన్ లో రెడ్ షర్ట్స్ అండ్ శారీస్ ధరించి 'యర్రా' కవాత్

**విజేత ఖమ్మం ప్రతినిధి:** మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ... ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి... దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు. ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి.కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగానిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా. అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని, ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశానికి ట్రంప్ ప్రమాదం దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కోడి కాళ్లు, సోయాబీన్, మొక్కజొన్నలు, పాల ఉత్పత్తులు, మిర్చి, పసుపు తదితర అమెరికా పంట ఉత్పత్తులను దేశం దిగుమతి చేసుకోవడం ద్వారా పౌల్ట్రీ, డెయిరీ రంగాలు దివాళా తీస్తాయన్నారు. 38 శాతం గా ఉన్న పాడి రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతింటారని హెచ్చరించారు.

**24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. దేశంలో వైషమ్యాలు సృష్టించే కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలను నిర్మించారు కాబట్టే శ్రీకాంత్ చిరస్మరణీయునిగా నిలిచారని అన్నారు. సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే పేదలకు ఇండ్ల పట్టాలుసీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతృత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోసు బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షించారు.

**'యర్రా' కవాత్..**

శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు రెడ్ షర్ట్స్, శారీస్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మనవళ్లు ప్రదర్శించిన కర్ర సాము ఆకట్టుకుంది. సెంటర్ లో ఏర్పాటుచేసిన శ్రీకాంత్ విగ్రహాన్ని బీవీ రాఘవులు ఆవిష్కరించారు. శ్రీకాంత్ ను అంతిమ గడియల నుంచి కాపాడేందుకు యత్నించిన వారిలో ఒకరైన మధురై ఎంపీ వెంకటేష్ ఈ వైగ్రహావిష్కరణకు రావాల్సి ఉందని, మార్చి నెలలో ఆరు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోనూ ఎలక్షన్స్ జరుగుతున్న దృష్ట్యా ఆయన రాలేకపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సత్తుపల్లి, మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యనారాయణ రెడ్డి, మడుపల్లి గోపాల్ రావు, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**విజేత గజ్వేల్ :** గ్రామాల అభివృద్ధి కేవలం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామారకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలు కొనసాగుతున్నాయి. శనివారం ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు బక్కల చిన్న లక్ష్మి కి ప్రొసీడింగ్ అందజేసి ఇళ్ళు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్ పాలకవర్గ సభ్యుల తో కాలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పత్తి నర్సింలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సహకారం అవుతుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు రూపొందిస్తామని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా మని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దేవివిజయ రమేష్ వార్డ్ సభ్యులు రాజాబోయిన రమేష్,బక్కల ప్రభు,వనం శ్రీశైలం యాదవ్,పత్తి భూలక్ష్మి, నాయకులు మండల సేవా దళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్,మాదరి బాలరాజు,నక్క రమేష్,న్యాలా పల్లి పరమేష్, న్యాలా పల్లి వెంకటేష్, బాలచందర్,ఆకుల బాలరాజ్, లింగ అఖిల్,తిప్పర బోయిన బాల్ నర్సయ్య,బక్కల అంజయ్య, బచ్చన్న బాబు,తదితరులు పాల్గొన్నారు.

# టిజిఓ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం చైర్ పర్సన్ రేవతి ఆధ్వర్యంలో శనివారం టిజిఓస్ భవన్ లో రంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సవాల పోస్టర్ ను టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామారావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి శాంతిశ్రీ, శిరీష, నరహరి, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇరా వివాన్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించబడిన నేషనల్ సైన్స్ డే





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం పట్టణం నందుల శ్రీనివాస్ నగర్ లో గల న్యూ ఇరా వివాన్ స్కూల్ ప్రాంగణం నందు ప్రఖ్యాత శాస్త్రవేత్త అయిన సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సివి రామన్ వారి జీవిత విశేషాలను ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ తరగతుల నుండి విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రయోగాలను చేసి వాటి గురించి వివరించారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ మోడల్స్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించిడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించామని, విద్యార్థులు శాస్త్రియ ఆలోచనలను అభివృద్ధి చేసుకుంటూ అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు సూచించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థుల యొక్క ప్రతిభను కొనియాడుతూ విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమము నందు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ చావా హారిక , సైన్స్ విభాగానికి చెందిన భూమిక, స్వర్ణలత తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్...



**విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** కొమురం భీం రెబ్బెన మండలంలోని నారాయణపూర్ యూపీఎస్ పాఠశాలలో శనివారం మరుగుదొడ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ మాదాసు రవీందర్ భూమిపూజ చేసి ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని మధ్యాహ్న భోజనం చేసి, ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, బీఆర్ఎస్ నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కమనీయ రమనీయ అంగరంగ ౦
## వైభవోపేతంగా“శ్రీలక్ష్మీ వెంకటేశ్వర“ కళ్యాణ మహోత్సవం





**విజేత,రాయికల్:** “వినావేంకటేశం ననాథో ననాథః సదా వేంకటేశం స్మరామి స్మరామి! హరే వేంకటేశ ప్రసీద ప్రసీద! ప్రియం వేంకటేశం ప్రయచ్ఛ ప్రయచ్ఛ“ కోరిన కోర్కెలు నెరవేరుస్తూ అనుక్షణం అనుగ్రహిస్తున్న శ్రీ స్వామిని హృదయాంతరాలలో నింపుకొని ప్రతినిత్యం ఆరాధిస్తూ కొలుస్తున్న శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం రోజున ద్వాదశతిథి పునర్వసు నక్షత్ర శుభముహూర్తమున అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవ ఘట్టమును వేదపండితులు,ఆలయ అర్చకులు మురుగంటి రామకృష్ణ,కళ్యాణకృష్ణ,రామ్ గోపాల్ చారి వైదిక ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి ఎదురుకోలుగా తీసుకువచ్చి కళ్యాణ పీఠంపై ఆసీనులు చేసిన తదుపరి శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి కళ్యాణంను మంగళ వాయిద్యాలతో, భక్తులు జై శ్రీమన్నారాయణ! జై జై శ్రీమన్నారాయణ! శ్రీ వెంకటేశ్వర స్వామి గోవిందా! గోవిందా! అంటూ భక్తిస్మరణ చేస్తుండగా అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణలతో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవమును కమనీయంగా, రమనీయమైన కన్నుల పండుగగా ‘జై శ్రీమన్నారాయణ‘ భజనకీర్తన ల తో ఆలయం మారుమ్రోగుతుండగా అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణమును జరిపించారు. శ్రీ స్వామివారికినాణేములు,తులసిదళాలతో తులాభారంను నిర్వహించారు. అనంతరం భక్తులు ఓడి బియ్యం,ఫలా పుష్పాలు,మొక్కులు స్వామివారికి సమర్పించారు. ఆలయ అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందిస్తూ ఆశీర్వచనాలు చేశారు. శాశ్వతదాతల సహకారంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వామిఅన్నప్రసాదాన్ని అందజేశారు. ఇటిక్యాల గ్రామ శ్రీవల్లి సేవా సమితి 15 మంది సభ్యులు స్వామిసేవా కార్యక్రమంలో పాల్గొని సేవలను అందించారు. ఈ కార్యక్రమ ములో గ్రామసర్పంచ్ నీరటి శ్రీనివాస్,ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి,ఆలయకమిటీ సభ్యులు ఇద్దం మల్లారెడ్డి, డా.రఘునాథ్,సామల్లవేణు, కనపర్తి శ్రీనివాస్,అన్నపురంచిన్న లింబాద్రిగౌడ్,లక్ష్మయ్య,వార్డు సభ్యులు నాయకులు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెల్చాల్ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



భారీగా తరలివచ్చిన వివిధ గ్రామాల భక్తులు






**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** అంగరంగ వైభవంగా భక్తీ శ్రద్ధలతో వెల్చాల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్ద ల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల తో నిర్వహించారు. శనివారం మోమిన్ పెట్ మండలంలోని వేల్చాల్ గ్రామ శివారులోని పులిలంక అడవి ప్రాంతంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర మహోత్సవం నిర్వహించారు. పులిలంక గుట్టపైన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం తరువాత వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ దామోదర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మున్నూరి కిరణ్ కుమార్, రఘువీరారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంజీవరెడ్డి, సమ్మయ్య, మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి: విద్యా రంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



**విజేత, హైదరాబాద్ ప్రతినిధి:**టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గు చేటు

**విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది.**

అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్ కు విలువేముంది, విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుక చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా, కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచడం దుర్మార్గం. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇది. ఉపాధ్యాయులను అవమానించిన విద్యా కమిషన్ స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది ఉపాధ్యాయులారా మీకు అండగా బీజేపీ ఉంటుంది. ఇండ్ల కూల్చివేతలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం.. మావోయిస్టుల విషయంలో రేవంత్ రెడ్డిది ద్వంద్వ వైఖరి అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారు లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హైలైట్స్: విద్యా రంగ అభివృద్ధి కోసం అవసరమైన సిఫారసులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలు తగ్గించాలంటూ విద్యా కమిషన్ నివేదిక ఇవ్వడం సిగ్గు చేటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. విద్యా కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తులకే నైతికత లేదు. ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా ఏసీ గదుల్లో కూర్చుని రూపొందించిన నివేదిక అది. రిపోర్టును చెత్తబుట్టలో వేయండి. ఒకరకంగా చెత్తబుట్ట కూడా అవమానకరంగా భావించే నివేదిక ఇది. ఆ నివేదికను తీసుకెళ్లి మూసీలో విసిరేయండి. అని అన్నారు. ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసి అవమానించేలా నివేదిక ఇచ్చిందన్నారు. ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచాలని చేసిన సిఫారసులను అమలు చేస్తే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా విద్యార్థులంతా ఇకపై స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నారాయణ, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పు భాష తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే: తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టింది. విద్యాశాఖకు గత రెండేళ్ల నుండి మంత్రి లేరు. గత ప్రభుత్వంలోనూ విద్యాశాఖలో స్కావెంజర్లు లేరు. పేద విద్యార్థుల ఆశలు కలగానే మిగిలిపోతున్నాయ్. స్కూళ్లు ఉన్న చోట టీచర్లు లేరు. టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరు. అందరూ ఉన్న చోట కనీస సదుపాయాలు లేవు. డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతోంది. విద్యార్థులకు ప్రోత్సాహకం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుదామంటే ఫీజులు భరించలేని పరిస్థితి. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వలేని దుస్థితి. ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు. బకాయిలు ఇవ్వరు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వరు. విద్యా రంగం ఇన్ని సమస్యలతో కునారిల్లుతుంటే,విద్యా వ్యవస్థను ఏ విధంగా మెరుగుపర్చాలనే సోయి లేకుండా విద్యా కమిషన్ పూర్తి భిన్నంగా నివేదిక ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు విద్యారంగంపై అవగాహనే లేదు. విద్యా కమిషన్ లో విద్యావేత్తలు లేరు. విద్యా రంగ నిపుణులు లేరు. కనీసం విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులతో, విద్యా వేత్తలతో కూడా మాట్లాడిన దాఖలాల్లేవు. ఇవేమీ చేయకుండా ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతుందనే సాకుతో టీచర్ల జీతాల్లో కోత పెట్టాలని చెప్పడం విడ్డూరం. ప్రపంచంలో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్న దేశం ఫిన్ ల్యాండ్. ఆ దేశంలో ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు మాత్రమే అత్యధిక జీతాలు అందిస్తున్నారు. అందుకే విద్యలో ప్రపంచంలోనే అన్ని దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెప్పడమేంటి జీతాలు తగ్గిస్తే విద్యా రంగ వ్యవస్థ బాగుపడుతుందా దేని ప్రకారం జీతాలు తగ్గించాలని సిఫారసు చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వాళ్లంతా పేద పిల్లలే. అట్లాంటి పిల్లలు 35 మార్కులొస్తే పాస్ అయ్యే అవకాశముంది. కానీ ఆకునూరి మురళీ కమిషన్ మాత్రం 35 నుండి 45 మార్కులకు పెంచడం దుర్మార్గం. దీనివల్ల పేద పిల్లలంతా ఇక ఉన్నత విద్యకు వెళ్లలేరు. స్కూల్ స్థాయికే పరిమితమై ఆగిపోతారు. విద్యా రంగానికి ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇస్తున్నారు. కమిషన్ మాత్రం అందుకు భిన్నంగా నేరుగా హెడ్మాస్టర్ పోస్టుకు పరీక్షలు నిర్వహించాలని చెప్పడం విడ్డూరం. ఆకునూరు మురళి అర్బన్ నక్సలైట్ భావజాలం. ఆయన ఆధ్వర్యంలో కమిషన్ వేయడాన్ని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించింది.

## అమీన్‌పూర్ సరస్సు పరిరక్షణకు పీపుల్స్ అసోసియేషన్ గళం



**అమీన్‌పూర్: అక్షర విజేత :** పర్యావరణ పరిరక్షణకు నాంది పలుకుతూ అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రసిద్ధ అమీన్ పూర్ చెరువు వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జీవ వైవిధ్యానికి అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఈ సరస్సు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని, దాని పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు సరస్సులో ప్లాస్టిక్ మరియు ఇతర క్షీణించని వ్యర్థాలను వేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు వ్యక్తిగత బాధ్యతతో ముందుకు వచ్చి సరస్సు పరిశుభ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. అలాగే సరస్సులోకి డ్రైనేజ్ నీరు మరియు పరిశ్రమల వ్యర్థాలు చేరుతున్న అంశంపై సంఘం తీవ్రంగా స్పందించింది. ఇది జీవ వైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు మరియు భవిష్యత్ తరాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. సరస్సులోకి చేరుతున్న డ్రైనేజ్ మార్గాలను వెంటనే మూసివేయాలి పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థాలను కట్టుదిట్టంగా నియంత్రించి నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సరస్సు సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని పీపుల్ అసోసియేషన్ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు సూచనలు చేసింది. అమీన్‌పూర్ సరస్సు కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమే. ప్రకృతి పరిరక్షణలో రాజీకి తావు లేదు” అని సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అకుల తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణు మరియు సంపత్, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి మరియు మహేష్, సరస్సు పరిరక్షణ విభాగం సమన్వయకర్త కే.వి. రాజు, మహిళా విభాగం సిరిష, సంయుక్త కార్యదర్శులు నరేష్, విష్ణు, రవి, నరేందర్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ సరస్సు పరిరక్షణ కోసం నిరంతరంగా పోరాటం కొనసాగిస్తుందని ప్రకటించింది.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో ప్రారంభం




**విజేత, హైదరాబాద్ బ్యూరో :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని, భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకోవాలని ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసిపి జి. శంకర్ రాజు సూచించారు. కార్ఖానా శ్రీ చైతన్య స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఒక ఆదర్శ వ్యక్తి ఉండాలని, క్రమశిక్షణ, కృషి, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలకు ప్రతీకగా నిలిచిన స్వామి వివేకానంద నుండి స్ఫూర్తి పొందాలని పేర్కొన్నారు. సైన్స్ ఎక్స్‌పో ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమంను నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. రాధిక, డీన్ కె. కృష్ణం రాజు, ప్రైమరీ ఇన్‌చార్జ్ హిమబిందు సింగ్, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ రజ్ని సరినా, కోఆర్డినేటర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవన్ని అంబేద్కర్ భవన ఆవరణం లో నాయకులు మంద శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సన్నిల కవిత వెంకటేష్ ఎంపీడీవో విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నిల కవిత వెంకటేష్ ఎంపీడీఓ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఆర్ఐ నాగరాజు వార్డు సభ్యులు వెంకటేశం గౌడ్ మంద శ్రీనివాస్,మానస సురేష్,శ్రీనివాస్,వార్డెన్ మహేందర్ రెడ్డి జిపిఓ బాలయ్య శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సంపత్ దళిత సంఘాల నాయకులు ముత్తయ్య నాగయ్య వివిధ సంఘాల కుల నాయకులు నారల రాజయ్య, రాజశేఖర్ రెడ్డి సంపత్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ కుంటలో పార్కింగ్, టాయిలెట్ సమస్యలపై బండి రమేష్ పరిశీలన



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ప్రజా సమస్యల పరిష్కారంలో మన ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని బతుకమ్మ కుంటను సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. బతుకమ్మ కుంటకు వాకింగ్, స్కేటింగ్, ఓపెన్ జిమ్ కోసం వచ్చే ప్రజలు వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనాలను బయట రహదారులపై నిలిపివేయడం వల్ల స్థానికులకు అసౌకర్యం కలుగుతోందన్నారు. అలాగే టాయిలెట్ సౌకర్యం లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారిందని గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో మాట్లాడిన బండి రమేష్, వెంటనే ప్రత్యేక పార్కింగ్ స్థలం మరియు ప్రజల కోసం టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఫణీంద్ర, రంగమోహన్, పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత అక్క కడిగిన ముత్యమే!

లిక్కర్ కేసులో న్యాయమే గెలిచింది!!

తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు ఆర్, నాగేష్!!!




**విజేత, శివంపేట :** ఎవరిని కుట్రలు కుతంత్రాలు చేసిన చివరికి న్యాయమే గెలిచిందని తీవ్ర సంచలనంగా మారిన లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని తెలంగాణ జాగృతి రాష్ట్ర సీనియర్ నాయకు రాలు కవిత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితక్కకు లిక్కర్ విషయంలో ఎటువంటి సంబంధం లేదని రాజకీయ కక్షతోనే తనను ఇరికించారని తాను నిర్దోషిగా కడిగిన ముత్యంలా బయటకు వస్తానని మొదటి నుంచి కవితక్క చెపుతూనే వచ్చారని, అదే నేడు నిజమైందన్నారు ప్రజాస్వామ్య దేశంలో తమకు న్యాయ వ్యవస్థ పై అపారమైన గౌరవం నమ్మకం ఉన్నాయని ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన న్యాయ వ్యవస్థ మాత్రం వారి ఆరోపణల్లో పాస లేదని తేల్చి లిక్కర్ కేసులో కవిత అక్కకు ఏ టువంటి సంబంధం లేదని రౌస్ ఎవెన్యూ కోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. న్యాయం ధర్మం ఎప్పుడు సజీవంగానే ఉంటాయని ఈ తీర్పు స్పష్టం చేసిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తారని తెలంగాణ జాగృతి రాష్ట్ర సీనియర్ నాయకురాలు ఆయిలి కవితఅన్నారు.

# బ్రెయినీ స్టార్స్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని సహకారనగర్ లో కల బ్రెయినీ స్టార్స్ స్కూల్ సైన్స్ ఎక్స్పో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాధిక (హార్టికల్చర్ ఆఫీసర్ ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్), విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను సందర్శించి, వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ జైనుల్ పాషా , మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. శైలజా, సునీత, నాగమణి, నీలిమ, నగీన, ప్రశాంతి, మాధవి, తల్లిదండ్రులు మరియు అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.చివరిగా పాఠశాల యాజమాన్యం, టీచర్స్ రాధిక శాలువ తో సన్మానించడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

## మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**విజేత, దేవరకొండ :** శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ప్రతి ఒక్కరూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు శనివారం కొండమల్లెపల్లి మండలం బుడ్డోని తండాలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు.దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కవిత అక్క కడిగిన ముత్యమే!

## లిక్కర్ కేసులో న్యాయమే గెలిచింది!!

## ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై!!!



**విజేత, శివంపేట :** ఎవరిని కుట్రలు కుతంత్రాలు చేసిన చివరికి న్యాయమే గెలిచిందని తీవ్ర సంచలనంగా మారిన లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితక్కకు లిక్కర్ విషయంలో ఎటువంటి సంబంధం లేదని రాజకీయ కక్షతోనే తనను ఇరికించారని తాను నిర్దోషిగా కడిగిన ముత్యంలా బయటకు వస్తానని మొదటి నుంచి కవితక్క చెపుతూనే వచ్చారని, అదే నేడు నిజమైందన్నారు ప్రజాస్వామ్య దేశంలో తమకు న్యాయ వ్యవస్థ పై అపారమైన గౌరవం నమ్మకం ఉన్నాయని ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన న్యాయ వ్యవస్థ మాత్రం వారి ఆరోపణల్లో పాస లేదని తేల్చి లిక్కర్ కేసులో కవిత అక్కకు ఏ టువంటి సంబంధం లేదని రౌస్ ఎవెన్యూ కోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. న్యాయం ధర్మం ఎప్పుడు సజీవంగానే ఉంటాయని ఈ తీర్పు స్పష్టం చేసిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తారని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై అన్నారు.

# భక్తుల చెంతకే భద్రాద్రి రామయ్య 'కోటి గోటి తలంబ్రాలు'



**విజేత, దేవరకొండ :** శ్రీరామనవమి సందర్భంగా శ్రీ భద్రాచల సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో ఉపయోగించిన పవిత్ర కోటి గోటి ముత్యాల కళ్యాణ తలంబ్రాలను భక్తులకు ఇంటి వద్దకే అందించేందుకు టీ జీ ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ ప్రత్యేక సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు దేవరకొండ డిపో మేనేజర్ విజయకుమారి ,అసిస్టెంట్ మేనేజర్ పి.సైదులు లాజిస్టిక్స్ ఎటిఎం బద్రి నారాయణ తెలిపారు, భక్తులకు సౌకర్యవంతంగా నమ్మకంగా సేవలు అందించడమే టీ జీ ఎస్ ఆర్ టి సి లక్ష్యం మని తెలిపారు, భద్రాచలం వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు తలంబ్రాలు బుకింగ్ చేసుకోవాలనుకునే వారు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్ 9154298694 కు సంప్రదించి 151 రూపాయలు చెల్లిస్తే బుకింగ్ చేసి రసీదు ఇస్తారని స్వామివారి కళ్యాణం తర్వాత తలంబ్రాలు మీకు అందించబడును అని తెలియజేశారు

# ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మీ సొంతం..



## 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి..

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతుల ప్రోత్సాహకం..

## పటాన్చెరులోనే కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు..

## ఉద్యోగాల కల్పన కోసం అన్ని వసతులతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల..

## 14 వేల మంది పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులచే పరీక్షా సామాగ్రి పంపిణీ..





**అక్షర విజేత పటాన్చెరువు :** ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మన సొంతం అవుతుందని.. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని 10వ తరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో తన సొంత నిధులతో పదోతరగతి విద్యార్థుల కోసం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులతో మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని.. ఇలాంటి సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు.. ప్రణాళిక బద్ధంగా చదివేందుకు ఈ తరగతులు ఎంతగానో ఉపకరిస్తున్నాయని తెలిపారు. చదువు అంటే కేవలం ర్యాంకులు ఒక్కటే కాదని.. ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలు, మానసిక సామర్థ్యం, శారీరక ధారుడ్యం పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సొంత నిధులతో నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో.. పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని గుర్తు చేశారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో పారిశ్రామిక రంగానికి అవసరమైన ఉద్యోగులను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వంతో చర్చించి పాలిటెక్నిక్ కళాశాల సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో అత్యాధునిక ల్యాబ్ సైతం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులు రాములు, సుధాకర్, మండల విద్యాధికారి పీపీ రాథోడ్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మధు, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, నర్రా బిక్షపతి. ఐలేష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 3

## అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## సంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరించాలి.





**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# "ఆహారమే మీ ఔషధం" శంభీపూర్ క్రిష్ణ సందేశం

## పోషకాహారమే ఆరోగ్యానికి పునాది సన్ రైస్ మోడల్ స్కూల్‌లో పోషకాహార దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్ దుండిగల్‌లో సన్ రైస్ మోడల్ స్కూల్‌లో పోషకాహార దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, "మంచి పోషకాహారం మన శరీరానికి మాత్రమే కాకుండా మనసుకూ శక్తినిస్తుంది. దీర్ఘకాలిక ఆరోగ్యానికి, వ్యాధి నివారణకు పునాదిగా పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి ఆహారం తీసుకోవడం



చాలా ముఖ్యమని, "ఆహారమే మీ ఔషధంగా ఉండనివ్వండి; మీ ఔషధమే మీ ఆహారమని" సూచించారు.మనం తీసుకునే ఆహారం ఒక బ్యాంకు ఖాతా వంటిదని, మంచి ఆహార ఎంపికలు మంచి పెట్టుబడుల్లాంటివని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు చిన్నప్పటి నుంచే అలవర్చుకుంటే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు.సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు పోషకాహారంపై రూపొందించిన నమూనాలు, చార్టులు మరియు శాస్త్రీయ ప్రయోగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత విలువను చేర్చాయి.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, ఈ శ్రీనివాస్, యువ నాయకులు విష్ణు, భాను, ఇతర నాయకులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# విజయానంద్ కు జేసీఐ అలుమ్ని క్లబ్ ఉత్తమ జోన్ వైస్ చైర్మన్ ఆఫ్ ఇండియా అవార్డు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరానికి చెందిన జిలకర్ విజయానంద్ కు గోవా లో రియో రిసార్ట్ లో నిర్వహించిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా అలుమ్ని క్లబ్ నేషనల్ కాన్ఫరెన్స్ 2025లో ప్రతిష్ఠాత్మక అవుట్‌స్టాండింగ్ జోన్ వైస్ చైర్మన్ అవార్డు ఆఫ్ ఇండియా దక్కింది. గత ఏడాది పొడవునా వివిధ ప్రాజెక్టులు,వివిధ శిక్షణ కార్యక్రమాలు చేసిన సేవాకు గానూ గుర్తింపుగా నేషనల్ చైర్మన్ అంజలి గుప్తా ప్రధానం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన నేషనల్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందని, అవార్డ్ కు తన పేరును ప్రతిపాదించిన జోన్ చైర్మన్ డి.వి.ఎస్. గుప్తా, జోన్ 12 అధికారులకు విజయానంద్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ నేషనల్ ఆఫీసర్లు సునీల్ కుమార్, వినయ్ మెహతా, జైకుమార్,మనోజ్ టక్కర్, జీవీఎన్ రాజు,భగవాన్ వైయస్.గంప నాగేశ్వర్ రావు,జోన్ 12 చైర్మన్ 2025,డి వి ఎస్ గుప్తా, 2026 చైర్మన్ నవీన్ చవల్లా, జోన్ బోర్డు సభ్యులు శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, శ్యాంసుందర్, రీజియన్ చైర్మన్ లావణ్య, అపర్ణ, నిధి టక్కర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన హిందూ సంస్కృతి,ం సంప్రదాయాలకు ప్రతీక మేరు కులస్తులు

## పేద మేరు కులస్తులకు తన ట్రస్ట్ ద్వారా 10 కుట్టు మిషిన్లు ఉచితంగా అందజేత

## టైలర్స్ డే వేడుకలో పాల్గొన్న ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సనాతన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు మేరు కులస్తులు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారని వారు కుట్టే కుట్టు మిషన్లకు పూజ చేయనిదే బట్టలు కూడా కుట్టరని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పేర్కొన్నారు. అది వారికి ఉన్న హిందూ సంస్కృతి యొక్క గొప్పదనం గౌరవం అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐక్యతకు మారుపేరు మేరు కులస్తులు అని ఎమ్మెల్యే అన్నారు. వారంతా ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వంతో వారికి రావాల్సిన ఫలాలను పోరాడి మరి దక్కించుకుంటారని పేర్కొన్నారు. టైలర్స్ డేకు తనకు ఎనలేని సంబంధం ఉందని, ప్రతి టైలర్స్ డే రోజున మేరు కులస్తులు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రోత్సాహం అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా టైలర్స్ బట్టలు కుడితేనే మాలాంటి రాజకీయ నాయకులు ఖద్దరు బట్టలు ధరిస్తారని, అందరూ రెడీమేడ్ దుస్తులకు దూరంగా ఉండి దర్జీలు కష్టపడి కుట్టే బట్టలను ధరించాలన్నారు. ఈ సందర్భంగా మేరు కులస్తులలో అత్యంత పేదవారు గా ఉన్న టైలర్స్ కు ఎమ్మెల్యే తమ ట్రస్ట్ ద్వారా పది కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. దీంతో మేరు కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మేరు కుల సంఘం అధ్యక్షులు హన్మంతరావు, కార్యవర్గం సభ్యులు, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, చింతకాయల రాజేందర్, బెల్లల్ శశాంక్, బీజేపీ నాయకులు పండు, బంటు, ప్రవీణ్, మురళి, పవన్ ముండా, శివ, పంచారెడ్డి సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ సహాయ చర్యలు

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ.





**విజేత ఖమ్మంప్రతినిధి :** ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల రెవిన్యూ గ్రామంలో భూధాన్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసె వాసులకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాలైన అంబేద్కర్ భవన్, టిటిడిసి కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తమ గుడిసెలు తొలగించి, పునరావాస కేంద్రాలకు తరలించి తమకు మంచినీళ్లు భోజనాలు కూడా అందించడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బాధితులే స్వయంగా మెసేజ్ లు పంపిస్తున్నారు. కేటీఆర్ ఆదేశం మేరకు ఎంపీ రవిచంద్ర ముందుకు వచ్చి తన సిబ్బంది, బీఆర్ఎస్ నగర పార్టీ ద్వారా వెలుగుమట్ల బాధితులకు భోజనాలు దగ్గరుండి వడ్డించారు. గూడు చెదిరి, దిక్కుతోచని పక్షుల్లా మిగిలి మిగిలిపోయిన తమకు కడుపునిండా భోజనం పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి, ఎంపీ రవిచంద్ర కు వెలుగు మెట్ల బాధితులు చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులుగా కాలకృత్యాలు తీర్చుకోడానికి నీళ్లు కూడా లేవని చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని కూడా సమకూర్చారు. ప్రభుత్వం వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, బీఆర్టియు నాయకులు ఎస్కే పాషా, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా, వద్దిరాజు అభిమానులు నాన్నబల హరీష్, జగదీష్, ఎండి షారు, రాజేష్, ప్రశాంత్, గణ తదితరులు పాల్గొన్నారు.

# బుడ్రాన్‌పల్లిలో నూతన ముదిరాజు సంఘం

## ఏకగ్రీవంగా కమిటీ ఎన్నిక



**విజేత, పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట మండలం: మండల పరిధిలోని బుడ్రాన్‌పల్లి గ్రామంలో నూతన ముదిరాజు సంఘాన్ని శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. సంఘ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. సంఘ అధ్యక్షుడిగా మంద్రు నాగభూషణం, ఉపాధ్యక్షుడిగా నీరుడి విఠల్, కార్యదర్శిగా రాకంచెర్ల మల్లేశం ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సాదు లక్ష్మణ్, పందికొండ గోపాల్, పందికొండ అంజయ్య, రాకంచెర్ల విఠల్, ముస్కూరి విట్టల్, మంద్రు గణేష్, సత్కాన్‌పల్లి చంద్రమోహన్, మంద్రు సాయిలు, నీరుడి రమేష్, నీరుడి శంకరయ్య, నీరుడి తుకారాంలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంఘ నాయకులు సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, యువతకు మార్గదర్శకత్వం అందించడం, విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడం వంటి అంశాలపై కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. గ్రామంలోని ముదిరాజు కుటుంబాల అభివృద్ధి కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నూతన కమిటీకి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం ఏర్పాటు గ్రామంలో సామాజిక ఐక్యతకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# "మేమేమైనా టెర్రరిస్టులమా సార్"



## ఖమ్మం వెలుగుమట్లలో ఈటెల ముందు భోరుమన్న భూదాన బాధితులు.

## గుండెల్ని పిండేస్తున్న గూడు చెదిరిన పేదల ఆక్రందనలు!

**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల. ఒకప్పుడు పేదల ఆశలకు, కలలకు సాక్ష్యంగా నిలిచిన ఆ ప్రాంతం, ఇప్పుడు కన్నీటి సంద్రంగా మారింది. రెక్కలు ముక్కలు చేసుకుని, పైసా పైసా కూడబెట్టి కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే నేలమట్టం అవుతుంటే ఆ పేదలు గుండెలు పగిలేలా రోదించారు. తమకు జరిగిన అన్యాయాన్ని, అధికారుల అమానుషత్వాన్ని బీజేపీ జాతీయ నాయకులు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముందు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ చెప్పుకున్నారు. వెలుగుమట్ల భూదాన భూముల బాధితులను పరామర్శించడానికి వెళ్లిన ఈటెల రాజేందర్ కుడుపుకోతను, అక్కడ నెలకొన్న హృదయ విదారక దృశ్యాలను చూసి చలించిపోయారు.

**శత్రువుల మీద దాడి చేసినట్లు 4000 మంది పోలీసులతో వచ్చారు**

పొద్దు పొద్దున్నే నాలుగు వేల మంది పోలీసు బలగాలను, మున్సిపాలిటీ వాళ్ళను, రెవెన్యూ వాళ్ళను వేసుకుని వచ్చారు సార్. మేమేమైనా టెర్రరిస్టులమా? దేశద్రోహులమా? ఎందుకు సార్ మా మీద ఇంత దౌర్జన్యం? కనీసం రెండు గంటల సమయం అడిగినా



ఇవ్వలేదు. ఇంట్లోని వస్తువులు, కనీసం గ్యాస్ బండలు, పిల్లల పుస్తకాలు కూడా తీసుకోనివ్వకుండా ఇళ్లను కూల్చేశారు.." అంటూ మహిళలు ఈటెల ముందు భోరుమన్నారు. గర్భవతులు, చిన్న పిల్లలు నాలుగు రోజులుగా చెట్ల కిందే నిద్రపోతున్నారని, చీకట్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రూ.28 లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకున్నా.అంతా మట్టిలో కలిసిపోయింది. ఒక తండ్రి తన గోడును వెళ్లబోసుకున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తుంది. "నాకు ఇద్దరు పిల్లలు సార్, ఒకరు డిగ్రీ, ఒకరు పీజీ చదువుతున్నారు. నాకున్న పది లక్షలు, భార్య నాలుగు లక్షల బంగారం అమ్మి, మరో 14 లక్షలు అప్పు తెచ్చి మొత్తం 28 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను సార్. ఇప్పుడు ఆ ఇల్లు మట్టి దిబ్బ అయింది. నేను ఆ అప్పులు ఎలా తీర్చాలి? నా పిల్లలను ఎలా చదివించుకోవాలి?" అంటూ ఆ తండ్రి పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. హైకోర్టు స్టేటస్ కో ఉన్నా కూల్చేశారు!బాధితులు చట్టపరంగా తమకున్న హక్కులను కూడా అధికారులు కాలరాశారని ఆరోపిస్తున్నారు. "గత 8 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాము. మాకు ఇంటి నంబర్లు ఇచ్చారు, పన్నులు కడుతున్నాము. అన్నింటికీ మించి హైకోర్టు నుండి 6 ఆర్డర్లు ఉన్నాయి, 'స్టేటస్ కో' (ఎలా ఉన్నది అలానే ఉంచాలి) అని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా కలెక్టర్, అధికారులు ఖాతరు చేయలేదు. హైకోర్టును గౌరవించని వాళ్లు ఇక మాకు ఎక్కడ న్యాయం చేస్తారు సార్" అని ఒక విద్యావంతురాలైన బాధితురాలు ప్రశ్నించడం అధికారుల తీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది.



**రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే మా ఇళ్ల కూల్చివేత**

ఈ కూల్చివేతల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. "ఇది భూదాన భూమి కాదు సార్, ఇదంతా ఒక రియల్ ఎస్టేట్ కుట్ర. స్థానిక నాయకులు (కొంతమంది పేర్లు ప్రస్తావిస్తూ) ఇక్కడ 100 కోట్ల రూపాయల విలువైన విల్లాలు కట్టుకోవడానికి, 62 ఎకరాల ఈ భూమిని కబ్జా చేయడానికి పేదలమైన మా పొట్ట కొట్టారు. పెద్దోళ్ల ఫామ్ హౌస్ లు అక్రమంగా ఉన్నా కూల్చరు, కానీ 50 రూపాయల గజం కొనుక్కుని గుడిసెలు వేసుకున్న మా ఇళ్లు మాత్రం కూల్చేస్తారా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఈటెల రాజేందర్ భరోసా**

బాధితులు రాత్రికి రాత్రే కప్పుకోవడానికి వేసుకున్న ప్లాస్టిక్ కవర్లు, కూలిపోయిన రేకుల షెడ్లను ఈటెల రాజేందర్ స్వయంగా పరిశీలించారు. కన్నీరు పెట్టుకుంటున్న వృద్ధులను, మహిళలను ఓదార్చారు. "చంటి పిల్లలు, గర్భిణీ స్త్రీలు అనే కనికరం లేకుండా, కనీసం బట్టలు, బియ్యం తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరు అమానుషం" అని ఆయన మండిపడ్డారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు,గల్లా సత్యనారాయణ ,నాయకులు శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, వీరవల్లి రాజేష్, కుమిలి శ్రీనివాస్, ఏలూరి నాగేశ్వరరావు,రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి,మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికేకానీ మేథస్సుకు కాదు. . .

## జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని డి. పద్మ అనిల్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వైకల్యం అనేది శరీరానికే కానీమనిషి మేధస్సుకు కాదని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని డి.పద్మ అనిల్తెలిపారు. ఎంతోమంది స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడంమనిషి మేధస్సుకు నిదర్శనం అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం మారుతి నగర్ లో గలస్నేహ సొసైటీ దివ్యాంగ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ హాజరై కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకల్యాన్ని వీడి ఆత్మస్థైర్యం, మానసికస్థైర్యంతో ముందుకు వెళ్లడం ద్వారా అద్భుతాలు సృష్టించడం జరుగుతుందన్నారు. స్నేహసొసైటీ దివ్యాంగుల పాఠశాల నుండి ఇప్పటికే సుమారు ఐదుగురు విద్యార్థులుజాతీయస్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకారణమని, కేవలం స్నేహ సొసైటీ విద్యార్థులే కాకుండా మన భారతదేశంలో ఎంతోమంది శారీరక వైకల్యాన్ని అధిగమించి వివిధ రంగాల్లో రాణించడంజరిగిందన్నారు. ఎన్నో అద్భుతాలు సృష్టించడం జరిగిందన్నారు. అంగవైకల్యంతోజన్మించినప్పటికీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహంఇచ్చినప్పుడే అంద విద్యార్థులైనప్పటికీ వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తారనితెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని



పురస్కరించుకొని దివ్యాంగ విద్యార్థులు తమలోదాగి ఉన్న మేదస్సుకు పదును పెట్టి రకరకాల సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించడంఅభినందించదగ్గ విషయం అన్నారు. దివ్యాంగ విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంచేదిశగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ రాజేశ్వరి,స్నేహ సొసైటీ ఉపాధ్యాయసిబ్బందిని ఆమె అభినందించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సైన్స్అధికారి గంగా కిషన్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు విజయనంద రావు, విజన్ ఎంపవర్రాకేష్, ఆయా పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అనేది జీవన మనుగడలోచాలా ముఖ్యమైందన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు సైన్సు మీద ఆధారపడి ఉంటుందనితెలిపారు. సర్ సివి రామన్





అలాగే ఎంతో మంది నిపుణులు అద్భుతాలు సృష్టించిన విషయాలనువిద్యార్థులకు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులుప్రదర్శించిన ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా తిలకించి చేసిన ప్రదర్శనను గురించి అడిగితెలుసుకున్నారు. విద్యార్థులను ఎంతో అభినందించారు. పిల్లలను ఎప్పుడైనాప్రోత్సహించినప్పుడే ఇలా ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. జాతీయసైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యాసరచనపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలోపాల్గొన్న ప్రతి ఒక్కరికి జ్ఞాపికలు మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.

# మోడల్ ఐక్యరాజ్యసమితి సమావేశంతో మెదక్‌లో విద్యార్థుల ప్రతిభ



**విజేత మెదక్ :** మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మోడల్ ఐక్యరాజ్యసమితి మోడల్ యునీటెడ్ నేషనల్ మూన్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ప్రపంచ దేశాల వ్యవహారాలపై అవగాహన కల్పించడం, వాదనప్రతివాద నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాధికారి విజయ, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవేలీ ఘనపూర్ ఎంఈఓ మధుమోహన్, సీఎంఓ రాజు, ఏఎస్ఓ నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ సమస్యలపై



అవగాహనతో పాటు ప్రజాస్వామ్య విధానాల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 56 మంది విద్యార్థులు 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఆయా దేశాల తరపున అంతర్జాతీయ శాంతి, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, మానవ హక్కులు, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఆ దేశాల విధానాలు, సమస్యలు, పరిష్కార మార్గాలపై స్పష్టంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడం విశేషం. మరో 10 పాఠశాలల నుంచి 10 మంది విద్యార్థులు జర్నలిస్టులుగా వ్యవహరించి సమావేశాన్ని సమీక్షించారు. చర్చల అనంతరం న్యాయనిర్ణేతలుగా మెదక్ ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు



రఘువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు విజేతలను ఎంపిక చేశారు. చైర్మన్‌గా రవిబాబు, వైస్ చైర్మన్‌గా నర్సింలు, అనుసంధానకర్తగా ప్రభాకర్ బాధ్యతలు నిర్వహించారు. సూపర్వైజర్లుగా దేవిసింగ్, సత్యనారాయణ, ప్రసాద్‌రెడ్డి, ప్రశాంత్, భూలిబాయి, సంగీత, సుజాతలు సమన్వయం చేశారు. సమావేశంలో ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు ఏఎంఓ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలు, ప్రపంచ అవగాహన పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, స్వరూపరాణి, కిషన్ ప్రసాద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# అర్రైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం

## ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్





**విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని మాడ్యులస్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రత గురించి ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాస్కర్, పాఠశాల సిబ్బంది మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గౌరారం లోగ్రామ సభ నిర్వహణ





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరా మెరుగుపరచడం, నీటి ఎద్దడి లేకుండా చూడాలని. వీధి దీపాలు డ్రైనేజీ ఉపాధి హామీ గ్రామాభివృద్ధికి సంబంధించి పలు కీలక తీర్మానాలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్,దొడ్ల హన్మాండ్లు పంచాయతీ కార్యదర్శి వార్డు నెంబర్ కుమ్మరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు జె శంకర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్

# గజ్వేల్ నూతన పదవులు ఎన్నిక

## యూనియన్ నూతన అధ్యక్షుడు పురం ఆంజనేయులు



**విజేత గజ్వేల్ :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ గజ్వేల్ యూనియన్ పదవులు ఎన్నుకోవడం జరిగింది.తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా పురం ఆంజనేయులు కొలుగురు ఉపాధ్యక్షులు కాతింగుల కరుణాకర్ రెడ్డి బొడ్డు విజయ్ కాంత్ ప్రధాన కార్యదర్శి నరిశెట్టి నర్సిములు సహాయ కార్యదర్శి కొత్త గంగాధర్ రావు కోశాధికారి బాకి నరసింహులు కార్యదర్శి శివకుమార్ ప్రచార కార్యదర్శి ఎల్లం, సలహాదారుడు సాయి కృష్ణ,కార్యవర్గ సభ్యులు, రంగ బిక్షపతి,మంద బాలరాజ్,ఐరేని కుమార్ గౌడ్, పురం కుమార స్వామి,మానేగాళ్ల కృష్ణ, చెప్యాల కుమార్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పురం ఆంజనేయులు మాట్లాడుతూ అధ్యక్షుడు పురం ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ కి ఏ విధమైన సమస్యలు ఉన్నా కూడా వాటిని తీరుస్తానని అదే విధంగా సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన సభ్యుల సమక్షంలో ఆదుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.అధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.గంగాధర్ రావు,బి.ఆంజనేయులు,కే. నర్సింలు,పి.కుమారస్వామి, బి. నరేష్ గౌడ్,బి. సంపత్, అరుణ్ కుమార్,రమేష్,బాలరాజు, కుమార్,ప్రశాంత్,నాగరాజు, శివకుమార్,బిక్షపతి, సురేష్, కుమార్, రమేష్,మధుసూదన్ రెడ్డి,బాల్ రెడ్డి,స్వామి,అనిల్, శేఖర్,కృష్ణ,రవీందర్ రెడ్డి, నరేందర్, మహేందర్ రెడ్డి,నవీన్, నరేష్,భాస్కర్,సుధాకర్, రామచంద్రం,యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలుడ మెదక్‌లో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**విజేత, మెదక్ జిల్లా ప్రతినిధి :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలనే లక్ష్యంతో మెదక్ ఆర్డీవో రమాదేవి శనివారం పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్ లో కొనసాగుతున్న పరీక్షల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, ప్రశ్నాపత్రాలను నిర్ణీత సమయానికి తెరవడం, విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. ఎలాంటి అవకతవకలు లేకుండా కట్టుదిట్టమైన నిఘా మధ్య పరీక్షలు జరుగుతున్నాయో లేదో నిర్ధారించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, టాయిలెట్లు, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం వంటి మౌలిక వసతులను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే ఆన్సర్ షీట్లను పోలీసు బందోబస్తు మధ్య సురక్షితంగా తరలించాలని సూచిస్తూ, కాపీయింగ్‌కు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆర్డీవో స్పష్టం చేశారు.

# రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఇట్టి సందర్భంగా చంద్రశేఖర వెంకట రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు సైన్స్ పరికరములను ముగ్గుల పోటీ ద్వారా పలువురు విద్యార్థులు పాల్గొని ముగ్గులు వేశారు సైన్స్ పరికరములను పరిచయం చేస్తూ వాటి ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ద్వారా దేశంలోని అత్యున్నతమైన నోబుల్ పురస్కారాన్ని అందుకున్నారని తెలియజేశారు విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్రశ్నించడం ఆలోచించడం అలవర్చుకోవాలి తెలియజేశారు ప్రతి విషయాన్ని పాజిటివ్గా తీసుకొని క్రమశిక్షణతో చదవాలని తెలిపారు ఇటి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు ఉపాధ్యాయులు పసునూరి శ్రీధర్ సముద్రాల అంజయ్య గట్టు శ్రీవాణి సుంకే ఉమాదేవి సంగనభట్ల సురేందర్ బండపల్లి మల్లికార్జున్ జూనియర్ అసిస్టెంట్ పులి ఉదయ్ కుమార్ సి ఆర్ పి లు సురేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కవిత అక్క కడిగిన ముత్యమే!

## లిక్కర్ కేసులో న్యాయమే గెలిచింది!!

## తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు ఆర్, నాగేష్!!!



**విజేత, శివంపేట. :** ఎవరిని కుట్రలు కుతంత్రాలు చేసిన చివరికి న్యాయమే గెలిచిందని తీవ్ర సంచలనంగా మారిన లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు ఆర్ నాగేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితక్కకు లిక్కర్ విషయంలో ఎటువంటి సంబంధం లేదని రాజకీయ కక్షతోనే తనను ఇరికించారని తాను నిర్దోషిగా కడిగిన ముత్యంలా బయటకు వస్తానని మొదటి నుంచి కవితక్క చెపుతూనే వచ్చారని, అదే నేడు నిజమైందన్నారు ప్రజాస్వామ్య దేశంలో తమకు న్యాయ వ్యవస్థ పై అపారమైన గౌరవం నమ్మకం ఉన్నాయని ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన న్యాయ వ్యవస్థ మాత్రం వారి ఆరోపణల్లో పాస లేదని తేల్చి లిక్కర్ కేసులో కవిత అక్కకు ఏ టువంటి సంబంధం లేదని రౌస్ ఎవెన్యూ కోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. న్యాయం ధర్మం ఎప్పుడు సజీవంగానే ఉంటాయని ఈ తీర్పు స్పష్టం చేసిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తారని తెలంగాణ జాగృతి శివంపేట మండల అధ్యక్షులు ఆర్, నాగేష్ అన్నారు.

## శిక్షణ లేని బోధనతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం టీజీవీపీ





**విజేత, ఆర్మూర్ :** ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వకుండానే ఇంగ్లీష్ మీడియం నిర్వహణపై డీఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన టీజీవీపీ నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు కనీస శిక్షణ ఇవ్వకుండా ఇంగ్లీష్ మీడియం తరగతులు నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీయడమేనని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపి ) నగర అధ్యక్షుడు సుంకోజి అఖిల్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ అందుబాటులో లేనందున, అసిస్టెంట్ కమిషనర్ మరియు ఏఓ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ,జిల్లాలో వేలాది పాఠశాలలను ఇంగ్లీష్ మీడియానికి మార్చినప్రభుత్వం, ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడంలో ఘోరంగావిఫలమైందన్నారు. ఇంగ్లీష్ నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక అధికారులను నియమించినా,వారు ఏ ఒక్క పాఠశాలనూ సందర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు.సరైన గ్రామర్, రైటింగ్ నైపుణ్యాలు లేని బోధన వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.మండల స్థాయిలో వెంటనే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని,లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు సుజిత్, సిద్దు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిచన్ పల్లి ఘనంగా ఉన్నత పాఠశాల లో వైజ్ఞానిక దినోత్సవం





**విజేత,పాపన్నపేట :** జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి పునాదులు వేసిన అసాధారణ మేధావి సర్ సివి రామన్ కు ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎర్ర వెంకయ్య (యేసు ), ఉపసర్పంచ్ సంతోష్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ లీడర్స్ రజని కాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి , తదితరులు హాజరై విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్ట్స్, ఎగ్జిబిట్స్ నమూనాలను, విద్యార్థులు స్వయంగా గీసిన సైన్స్ పటాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులకు దాత సంతోష్ రెడ్డి పరీక్ష సామాగ్రి ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కిషన్ భద్రయ్య, శివలింగం, శివశంకర్, సుబ్బారావు గన్ను చంద్రకాంత్, డాక్టర్ బి దేవయ్య, పిఈటీ మహిపాల్, పాషా లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

**ఆర్టీసీ కార్గో ద్వారా కేవలం 151 రూపాయలతో భక్తుల చెంతకు తలంబ్రాలు.**

**పోస్టర్ ను ఆవిష్కరించిన సత్తుపల్లి డిఎం.**



**విజేత, సత్తుపల్లి.–** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణమహోత్సవ ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు కేవలం 151 రూపాయలకే అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం వారి కార్యాలయం నందు తలంబ్రాల పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ లలో కూడా సంప్రదించవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి 9154298585 & 7981790551, అశ్వరావుపేట 7337072844, వివిఎం బంజర 8185851075, కల్లూరు 8688972823, అన్నపురెడ్డిపల్లి 9701573644 నంబర్లకు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ గారి తో పాటు అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఏడీసీలు ఇబ్రాయిల్, అప్పారావు, ఆఫీస్ సిబ్బంది బాబురావు, కోటేశ్వరరావు, వి బి ఓ ఆనందరావు, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన సదస్సులి



**విజేత,బాల్కొండ :** రోడ్డు భద్రతపై బాల్కొండ పోలీసులు శనివారం కిసాన్ నగర్ లో ప్రజలకు అవగాహన కల్పించారు.ఎస్సై శైలేందర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్,వాసుదేవ్ అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.ప్రమాదాల నివారణకు తగిన భద్రత చర్యలు పాటించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కానిస్టేబుల్ పాల్గొన్నరు.

## ఇన్నోవేషన్ చాంపియన్ అవార్డు గెలుచుకున్న సైనిక్ స్కూల్ విద్యార్థులు



**విజేత, చొప్పదండి :** చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సైనిక్ స్కూల్ విద్యార్థు లు ఆర్ సామ్రాట్ బి హేమచంద్ర హైదరాబాద్ ఉప్పల్ మినీ శిల్పారామం లో జరిగిన రాష్ట్ర స్థాయి రోబోటిక్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో ఇన్నోవేషన్ ఛాంపియన్ అవార్డు గెలుచుకున్నారు రోబోటిక్స్ ఆవిష్కరణలో సవాళ్లు అనే అంశంపై 7 లేవల్స్ విజయవంతంగా పూర్తి చేసి ఈ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కర్నాల్ రాజా దత్త ప్రిన్సిపాల్ లింగయ్య విద్యార్థులను అభినందించారు

## జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు



**విజేత,, పినపాక :** పినపాక మండలం ఏడూళ్ళ .బయ్యారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ప్రత్యేకంగా వీడ్కోలు పలుకుతూ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు మార్గదర్శక సూచనలు అందిస్తూ, క్రమశిక్షణ, సమయపాలన విజయానికి మూల సూత్రాలని వివరించారు. పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, బోధన సిబ్బంది విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించి, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. చివరగా విద్యార్థులు గురువులకు కృతజ్ఞతలు తెలియజేసి, తమ విద్యా ప్రయాణంలో అందించిన మార్గదర్శకానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## యువతి కుటుంబానికి ఆర్థిక సాయం



**విజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణం ఆరో వార్డు గాంధీ నగర్ లోని జంగ సుప్రియ తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. నిరుపేద కుటుంబం కావడంతో యువతి వివాహానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలు మేరకు అనునిత్యం ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడిచి ఎమ్మెల్యే మాటను అమలు చేసే వ్యక్తి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు . ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ స్థానిక యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## సంస్కృతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

**పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా**



**విజేత,చేవెళ్ల :** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి పాఠశాలలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణ పరిరక్షణ, స్మార్ట్ సిటీ నమూనాలు, నీటి సంరక్షణ పద్ధతులు, సైన్స్ ఆధారిత ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రాజెక్టుల పని విధానం, ఉపయోగాలను వివరంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి పరిశోధనా మనోభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానం సమాజ అభివృద్ధికి కీలకమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని తెలిపారు.

## ఎన్టీఆర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని రోడ్డు గురించి వినతిపత్రం



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థి వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్,ఎన్టీఆర్ కాలనీ వాసులు కలిసి ప్రభుత్వ సలహాదారులు,పెద్దలు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గారిని కలిసి ఎన్టీఆర్ కాలనీ రోడ్డు (ప్రీమియర్ బార్ పక్కన ఆర్టీసీ వారు నిర్మిస్తున్న ప్రహరీ గోడ) విషయమై తెలిపి రోడ్డు కి సంబంధించిన డాక్యుమెంట్ కాపీని సర్ కి అందజేయడం జరిగింది.ఆ తర్వాత కలెక్టర్ ఆఫీసులో మీటింగ్ కి వెళ్ళగా మిర్దాపల్లి సర్పంచ్ యాల్ల సాయరెడ్డి వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ రిపోర్టర్ సాగర్, ఎన్టీఆర్ కాలనీ వాసులు జాడే శ్రీనివాస్,గోనె సాయికిరణ్, చిలివేరి నవీన్,బింగి రామకృష్ణ, కలిసి కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి అక్కడ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మేడం,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ గార్లను కలిసి సమస్యను వివరించగా వారు స్పందించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ చేసి సమస్యను వివరించి కాలనీ వాసులకి రోడ్డు మార్గం వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. తమకు ఇంతలా సహకరించినందుకు ఎన్టీఆర్ కాలనీ వాసులు వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ గారికి, మిర్దాపల్లీ సర్పంచ్ యాల్ల సాయరెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దిగ్నూర్‌లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని దిగ్నూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మెస్రం జంగుబాపు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కుల రహిత సమాజం నిర్మాణానికి మానవత్వం, సమానత్వం మరియు విద్య ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తి హక్కులు, గౌరవం కాపాడబడే సమాజమే నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యావంతులైన ప్రతి ఒక్కరూ సమాజంలో ఉన్న కుల, వర్ణ వివక్షలను తొలగించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. యువత సమాన హక్కుల కోసం చైతన్యవంతులై సామాజిక మార్పుకు దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్ఐ, జీపీవో ఎస్ఐ అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాల ద్వారా సామాజిక న్యాయం సాధించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పౌర హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సంకల్పం వ్యక్తం చేశారు. చివరగా సమానత్వం, సోదరభావం, మానవ విలువలతో కూడిన సమాజ నిర్మాణమే లక్ష్యమని స్పష్టం చేస్తూ కార్యక్రమం ముగిసింది.

## నాపై నిరాధార ఆరోపణలు చేయడం తగదు

**తమపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి**

**రాజకీయ లబ్ధి కోసమే కక్ష సాధింపు చర్యలు**

**బి ఆర్ ఎస్ పార్టీ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు ఎ.దయాకర్ రెడ్డి**



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** నాపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని బిఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు ఎ దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం నవాబ్ పెట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏ దయాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కొందరు తమపై పనిగట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం కక్ష సాధింపు చర్యలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గత నెల రోజుల క్రితం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఉపాధి కోసం వచ్చిన అమ్మాయి చనిపోయిన ఘటనలో నన్ను బాధ్యులుగా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు. బాధితులు మీడియా ముఖంగా తమకు ఎలాంటి సంబంధం లేదని ఒప్పుకున్న నాపై కొందరు రాజకీయ లబ్ధికోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పోలీసుల విచారణలో తమకు ఎలాంటి సంబంధం లేదని నిజనిర్ధారణ అయినప్పటికీ కొంతమంది నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తమ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొంతమంది నాయకులు నాపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తమపై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు.

## క్షత్రియ పాఠశాలలో విజ్ఞానమేళాలి





**విజేత,ఆర్మూర్ :** క్షత్రియ పాఠశాల చేపూర్ నందు విజ్ఞానమేళా కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. మనదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్ర వేత్త చంద్రశేఖర వెంకట రామన్ రామన్ ఎఫెక్ట్స్ సిద్దాంతాన్ని తననుతాను ధృపరచుకొన్న రోజు ఈ రోజు ఈ కార్యక్రమాన్ని క్షత్రియ విద్యా సంస్థల చైర్మన అల్జాపూర్ శ్రీనివాస్ ప్రారంభించారు.క్షత్రియ విద్యా సంస్థల సెక్రెటరీ శ్రీ అల్జాపూర్ దేవేందర్,స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పాల్గొన్న ఈ కార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి వికాసమునకు సైన్సు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.చంద్రశేఖర వెంకటరామన్ రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతమును తనను తాను దృవపరుచుకొన్న రోజు ను జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా భారతీయులందరు ఎంతో ఘనంగా జరుపుకుంటారని శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులందరు ఇటువంటి గొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని చదువులో ఉన్నత స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు.సెక్రటరి అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాన్ని నేర్చుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఒక వ్యక్తి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగడానికి విద్యార్థి దశ ఎంతో కీలకమని పేర్కొంటూ, మహనీయులు ఆశయాలను నేరవేర్చాలని విద్యార్థులకు సూచించారు స్కూల్ ప్రిన్స్ పాల్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ సిద్దాంతాన్ని ప్రపంచానికి తెలియ పరిచిన వ్యక్తి మన భారతీయుడని,అందుకు మనం ఎంతో గర్వపడాలని అన్నారు. చంద్రశేఖర వెంకటరామన్ భౌతికశాస్త్ర నోబెల్ బహుమతి మరియు భారతరత్న అవార్డు పొందిన గొప్ప వ్యక్తి అని స్వామి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గోని విద్యార్థులు ప్రదర్శించిన అద్భుత ప్రయోగాలను తిలకించారు.ఈ సందర్భంగా విద్యార్థుల కృషి పట్ల లి'తల్లిదండ్రులు'లితమసంతోషాన్నవ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మరియు విద్యార్థిని-విద్యార్థులు పాల్గోన్నారు.

# బుర్నాపూర్ కమ్యూనిటీ హాల్ సమస్య పరిష్కరిస్తా.....!

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కే వెంకటయ్య.





**విజేత పిట్లం :** కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలో ని బుర్నాపూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ సమస్యను ఈ నెల 9న ఉన్నత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా తీసుకువెళ్తారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కే వెంకటయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం నాడు పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో సమావేశంలో మాట్లాడారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడుల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ఈనెల 9న జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అధిక సంఖ్యలో దళితులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ ను అవమానించారని ఆయనపై సీఎం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటారని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యే వస్తేనే బందోబస్తు ఏర్పాటు చేస్తే చేస్తారు. అలాంటిది రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ గా ఉన్న నేను వస్తే బందోబస్తు ఏర్పాటు చేయరని ప్రశ్నించారు. ఇక గ్రామాలలో ఉన్న దళితులపై పోలీసుల చర్యలు ఎలా ఉంటాయో దీన్ని బట్టి గమనించగలరు. 1985లో బుర్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ కోసము స్థలాన్ని కేటాయించారు. కేటాయించిన స్థలమును ఇప్పుడున్న అగ్ర కులాల వారు అడ్డుకోవడం ఇంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతి దానికి ఒక సమస్య ఉన్నట్టు పరిష్కారం కూడా ఉంటదని తెలుసుకొని గ్రామ పెద్దలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. 1985 సర్పంచ్ సాయిలు సాక్షులుగా ఉన్నారని ఆయన కూడా బు ర్నాపూర్ గ్రామస్తుల తెలిపారని అలాంటప్పుడు మీకేంటి అభ్యంతరమని ప్రశ్నించారు. ఈ సమస్యను కలెక్టర్ ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు గుర్రల శ్రీనివాస్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసి మోహన్ జిల్లా అధ్యక్షులు భూమయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత బిడ్డలు పాల్గొన్నారు.

# శ్రీ సాయి స్కూల్ లో సైన్స్ డే





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి శ్రీ సాయి స్కూల్ లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా శనివారం సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ నరేష్,భాస్కర్,శివ కుమార్ ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయులు వినోద్, యాదుల్, శ్రావణి, రాజ్యలక్ష్మి, సింధూర, శాంతకుమారి, చైతన్య, స్వాతి,వర్ష, శృతి, పూజ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూర్ లైన్ పాఠశాలలో లో హోలీ సంబరాలు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఫ్యూర్ లైన్ పాఠశాలలో హోలీ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగులతో ఆనందంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.పాఠశాల డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ హోలీ పండుగ స్నేహం, సౌభ్రాతృత్వం ఆనందానికి ప్రతీక అని తెలిపారు. పిల్లలు పరస్పరం ప్రేమాభిమానాలతో కలిసి ఉండాలని, పండుగల ద్వారా భారతీయ సంస్కృతిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం రంగుల కాంతులతో కళకళలాడింది. ఈ సంబరాల్లో ఇంచార్జి లావణ్య,సంధ్య, గౌతమి,శిరిష పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మకత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రామర్తి గోపి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామర్తి గోపి స్థానిక శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాయన్న సహకారంతో విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యత చదువు యొక్క గొప్పతనం అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించి పోటీలలో పాల్గొన్న 42 మంది విద్యార్థులకు డిక్షనరీలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా రామర్తి గోపి మాట్లాడుతూ సి.వి రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28 తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని, అంతరిక్ష పరిశోధనలు చూడాలన్న వ్యవసాయంలో యాంత్రికరణ సంతరించుకోవాలన్నా, వైద్య ఆరోగ్య రంగం ఆయుష్షు పెంచుకోవాలన్న,శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక పరిశోధనలే మూలమని నేటి ఆధునిక ప్రపంచంలో వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని వాటన్నింటిని విద్యార్థులు అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించారు ఆయన అన్నారు. విద్యార్థులు ఇప్పటినుండే వారిలో ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికి తీయాలని విద్యార్థులలోని శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక అంశాలపై ఉన్న అభిరుచిని ఉపాధ్యాయులు గుర్తించి వారిని ప్రోత్సహించాలని మీ అందరికీ అత్యంత ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సహకారంతో ఎక్కడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి తాము అనుకున్న లక్ష్యాలను సాధించి శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక రంగంలో దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపడానికి విద్యార్థులుగా ఇప్పటినుండే సంసిద్ధులుగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సకినాల శివప్రసాద్, ప్రమోద్, జగడం సుమన్, బాల్ రెడ్డి, కిషోర్, నందకిషోర్, రంజిత్, గురిజాల హరీష్, ఎన్ఎస్ యుఐ,కౌశిక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి తెలంగాణాల్లో హైటెక్ జాతీయ రహదారి

## ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే చాలా స్పెషల్.!
## ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు 162 కిలోమీటర్ల నిర్మాణం
## తెలంగాణ, ఏపీని కలిపే యాక్సెస్ కంట్రోల్డ్ హైవే అన్ని చోట్లా లేటెస్ట్ టెక్నాలజీ వినియోగం
## ప్రతి 2 కిలోమీటర్లకు 360 డిగ్రీలు కవర్ చేసేలా సీసీ కెమెరాలు, స్ట్రీట్ లైట్లకు సోలార్ విద్యుత్ వినియోగం
## మే నెలలో ప్రధాని నరేంద్ర మోదీ తో ప్రారంభానికి ఏర్పాట్లు




**విజేత, సత్తుపల్లి. :** ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని దేవరపల్లి వరకు నాలుగు లేన్లలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే(ఎన్హెచ్ 365 బీజీ) ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. లేటెస్ట్ టెక్నాలజీ వినియోగంతో పాటు మరెన్నో కొత్త అంశాలను ఈ హైవే పనుల్లో ఉపయోగిస్తున్నారు. ఎన్ హెచ్ 65, ఎన్హెచ్ 16ను కలుపుతూ రూ.4451.87 కోట్లతో 162 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మిస్తున్నారు. భారత్ మాల పరియోజన కింద హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ లో ఐదు ప్యాకేజీలుగా విభజించారు. తెలంగాణ పరిధిలో మూడు ప్యాకేజీలు (105.240 కిలోమీటర్లు), ఏపీలో రెండు ప్యాకేజీలు (56.890 కి.మీ.) ఉంది. 2022లో పనులు ప్రారంభం కాగా, వేర్వేరు కారణాలతో పనులు ఆలస్యమయ్యాయి. ఎట్టకేలకు మున్నేరు మీద బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకోగా, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులుముమ్మరంగాజరుగుతున్నాయి. మరో రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేసి, మే మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగాప్రారంభించేందుకు హైవే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**తగ్గనున్న దూరం, ప్రయాణ సమయం!**

ఇప్పటి వరకు హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లేందుకు సూర్యాపేట, విజయవాడ మీదుగా 600 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ కొత్త హైవే వల్ల హైదరాబాద్, సూర్యాపేట, ఖమ్మం మీదుగా వైజాగ్ వెళ్లేందుకు 56 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు 3 నుంచి 4 గంటల ప్రయాణ సమయం తగ్గనుంది. మొత్తం స్లోప్ కలుపుకొని 30 మీటర్ల వెడల్పుతో ఈ హైవే నిర్మాణం జరుగుతోంది. ఒక వైపు 9 మీటర్ల చొప్పున రోడ్లు, మధ్యలో నాలుగున్నర మీటర్ల మీడియన్ ఉంటాయి. 18 చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో ప్రయాణించిన దూరాన్ని బట్టి ఎగ్జిట్ పాయింట్ దగ్గర టోల్ కట్ అవుతుంది. హైవేపైకి పశువులు రాకుండా యాక్సెస్ కంట్రోల్డ్ హైవేగా నిర్మిస్తున్నారు. ఎంట్రీ, ఎగ్జిట్ల దగ్గర వాహనాల డ్రైవర్లు, ప్రయాణికులు రెస్ట్ తీసుకునేందుకు 6 ట్రక్బేలు సిద్ధం చేస్తున్నారు. డొంకదారులు, అంతర్గత రహదారుల దగ్గర అండర్ పాస్ లు, సాగునీటి కాల్వల దగ్గర 10 మేజర్ బ్రిడ్జిలు, 49 మైనర్ బ్రిడ్జిలు నిర్మించారు. ఒక వైపు రెండు లేన్లకు గాను 80, 100 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ గా నిర్ణయించారు.

**విల్లు ఆకారంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి!**

ఖమ్మం నగరాన్ని ఆనుకొని వెళ్తున్న రైల్వే ట్రాక్ పై నుంచి ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులుజరుగుతున్నాయి. దీన్నివిల్లుఆకారంలోనిర్మిస్తున్నారు. బౌ స్ట్రింగ్ గిర్డర్ బ్రిడ్జిగా దీన్ని వ్యవహరిస్తున్నారు. 52 మీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి 360 మెట్రిక్ టన్నుల బరువు ఉంటుంది. దీన్ని పూర్తిగా ఛత్తీస్ గఢ్ లోని భిలాయ్ లో హైగ్రేడ్ స్టీల్ తో నాలుగు నెలల పాటు తయారుచేశారు. తర్వాత విడిభాగాలుగా తీసుకువచ్చి మళ్లీ ఇక్కడ వెల్డింగ్ చేస్తున్నారు. జాకీల సాయంతో క్రమంగా పైకి ఎత్తుతున్నారు. 11 మీటర్ల ఎత్తుండే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని కంప్లీట్ చేసేందుకు ఇంకా రెండు నెలలు పడుతుందని ఆఫీసర్లు చెబుతున్నారు. మార్చి నెలాఖరుకు ఒకవైపు నిర్మాణాన్ని కంప్లీట్ చేసి, రాకపోకలకు అనుమతి ఇస్తామంటున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా రైల్వే అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోంది. ప్రతి దశలో రైల్వే సేఫ్టీ టీమ్ తనిఖీలు చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే పనులు ముందుకెళ్తున్నాయి.

**రూల్స్ బ్రేక్ చేయకుండా సీసీ కెమెరాలతో చెక్!**

162 కిలోమీటర్ల ఈ జాతీయ రహదారిపై ప్రతి రెండు కిలోమీటర్లకు 360 డిగ్రీలు కవర్ చేసే ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. ప్రతి కెమెరా ఒక కిలోమీటర్ దూరం వరకు వీడియోను రికార్డ్ చేస్తుంది. ఇన్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్ తో ఈ కెమెరాలు 24 గంటలు పని చేస్తాయి. వాహనాలు ఓవర్ స్పీడ్ వెళ్లినా, బాగా నెమ్మదిగా వెళ్లినా, రాంగ్ రూట్ లో వెళ్లినా, సీటు బెల్ట్ పెట్టకపోయినా, హైవేపై వాహనం నిలిపి ఉంచినా ఆ వాహనాల ఫొటోలు తీస్తాయి. జూమ్ చేసినా వీడియో క్లారిటీ దెబ్బతినకుండా, వాహనాలు స్పీడ్ గా వెళ్తున్నా నెంబర్ ప్లేట్ కూడా రికార్డ్ అయ్యేలా హై రిజల్యూషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలతో పాటు హైవే మధ్యలో ఏర్పాటు చేస్తున్న లైట్లకు కూడా పూర్తిగా సోలార్ ప్యానల్స్ బిగించారు. బయటి నుంచి విద్యుత్ అవసరం లేకుండా, సోలార్ తోనే నడిచేలా వాటికి రీచార్జబుల్ బ్యాటరీలను బిగించారు. వేరియేబుల్ మెసేజ్ సైన్(వీఎంఎస్) బోర్డులను అక్కడక్కడ ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్, వెదర్, ట్రాఫిక్ డైవర్షన్ ఇన్ఫర్మేషన్, అలర్ట్ మెసేజ్లను ఈ సైన్ బోర్డుల్లో ప్రదర్శిస్తారు.

**అడ్వాన్స్ డ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్!**

ఐదు ప్యాకేజీల్లోనూ అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్(ఏటీఎంఎస్) సెంటర్ ను ఏర్పాటు చేశారు. వీటి పరిధిలో ఉండే సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి రియల్ టైమ్ ట్రాఫిక్ మూమెంట్ ను పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లపై మానిటర్ చేస్తారు. వాహనదారులు రూల్స్ బ్రేక్ చేస్తే సీసీ కెమెరాలు ఆటోమేటిక్ గా రికార్డు చేసి, ఫొటోల రూపంలో ఏటీఎంఎస్ సెంటర్ కు పంపిస్తాయి. ప్రమాదం జరిగినా, వాహనం అనుకోకుండా ఆగిపోయినా ఈ సెంటర్ లోని ఎల్ఈడీ స్క్రీన్లపై అలర్ట్ చేసేందుకు పాప్ అప్ మెసేజ్ వస్తుంది. హైవే ప్రారంభం తర్వాత అన్ని కెమెరాలు అన్ని చోట్లా కనిపించేలా చూడడంతో పాటు రాష్ట్ర పోలీసులకు వీటిని అనుసంధానం చేయాలని నిర్ణయించారు. దీంతో నేరుగా ట్రాఫిక్ చలానా జనరేట్ అయ్యేలా ఉపయోగించనున్నారు. ఇక యాక్సిడెంట్లు లేదా ట్రాఫిక్ మళ్లింపు సమయంలో ఉపయోగపడేలా ప్రతి 5 కిలోమీటర్లకు ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్ ను ఏర్పాటు చేశారు.

**రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేస్తాం..**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మొట్టమొదటి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే ఇదే. సంప్రదాయ హైవేల తరహాలో కాకుండా స్మార్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తూ ఈ హైవే నిర్మిస్తున్నాం. రోడ్ సేఫ్టీని క్లోజ్గా మానిటర్ చేసేలా చర్యలు తీసుకున్నాం. సీసీ కెమెరాలు, ఏటీఎంఎస్లు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ వాయిలేషన్స్ తగ్గుతాయి. రెండు నెలల్లో పనులన్నీ కంప్లీట్ చేసి, మే నెలలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నాం అని అధికారులు తెలిపారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధియే నా ధ్యేయం: ఎమ్మెల్యే జారే



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్య మహిళా సాధికారత వ్యవసాయం మత్స్య రంగాలకు సంబంధించిన పనులకు శంఖుస్థాపనలు చేసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు పాతగంగారం గ్రామంలో డ్వాక్రా మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అలాగే ప్రైమరీ స్కూల్ కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి విద్యాభివృద్ధికి ప్రాధాన్యతను ఇచ్చారు జగన్నాధపురం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు మూకమామిడి గ్రామంలో గ్రామసభలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు చౌటిగూడెం గ్రామంలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనానికి శంఖుస్థాపన చేశారు అనంతరం టీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అదేవిధంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల పెంపకం యూనిట్‌ను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు పొగళ్లపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్ నందు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు తిమ్మంపేట గ్రామంలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు ములకలపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు అందజేశారు అదే ప్రాంతంలో పౌల్ట్రీ షెడ్‌ను ప్రారంభించారు మాదారం పంచాయతీలో మంగపేట టీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి పునాది వేశారు సత్యంపేట గ్రామంలో ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు రామాంజనేయపురం గ్రామంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు , మండల అధికారులు, బత్తుల అంజి , కారం సుధీర్ , సురభి రాజేష్, కొప్పుల రాంబాబు గ్రామపంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఔషధ గుణాల గని పారిజాతం..
# ఈ పువ్వు ఎన్ని వ్యాధులను తగ్గిస్తుందో తెలిస్తే ఖచ్చితంగా వదిలిపెట్టరు..




సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత పుష్పాలను దేవతార్చనలో మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఇది దివ్యౌమనదిగా పరిగణిస్తారు. ఈ చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. దీని సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత చెట్టు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని పువ్వులను సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేదంలో పారిజాతం మొక్కకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వాత, కఫ అసమతుల్యత ఏర్పడి, ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పారిజాత చెట్టు ఆర్థరైటిస్ చికిత్సకు దివ్యౌషధం. దీని ఆకులను ఈ చికిత్స కోసం ఉపయోగిస్తారు. ముందుగా, ఆకులను నీటిలో మరిగించి కషాయం తయారు చేస్తారు. తరువాత దానిని రోగికి నిర్ణీత మొత్తంలో (30 మి.లీ) ఇస్తారు. అదనంగా, పారిజాత ఆకుల పేస్ట్ మోకాలి, కీళ్ల నొప్పులకు అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

పారిజాత ఆకులు యాంటీఆక్సిడెంట్లుగా, రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. మంచి సువాసనగల ఈ తెల్లని పువ్వులు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. వాటిలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరం. ఇంకా, పారిజాత ఆకులను రోగనిరోధక శక్తిని పెంచేదిగా ఉపయోగిస్తారు. దీని ఔషధ లక్షణాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

పారిజాత పువ్వుల సువాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంకా, దాని సువాసన ఇంటి అంతటా వ్యాపించి, సానుకూల శక్తిని తెస్తుంది. ఈ మొక్క నాటిన ఏ ప్రాంతంలోనూ ప్రతికూల శక్తులు ప్రవేశించలేవని నమ్ముతారు. దీని ప్రభావం కుటుంబ సభ్యులందరి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రజాదరణ పొందిన నమ్మకం ప్రకారం, ఇది దీర్ఘాయువును కూడా తెస్తుంది.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

**ఏకాగ్రతను పెంచడం**

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

**లైటింగ్ ప్రభావ నియంత్రణ**

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిఫ్లెక్ట్ చేయవు.

**పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ**

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**మానసిక ప్రభావాలు ఏమిటి?**

రంగులు మన మనస్సుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఆకుపచ్చ ఆరోగ్యం, శాంతి భద్రతను సూచిస్తుంది. నీలం విశ్వాసం, స్థిరత్వం, ఏకాగ్రతను సూచిస్తుంది.ఆసుపత్రి వాతావరణంలో, ఈ రంగులు వైద్యులు, రోగులకు విశ్వాసాన్ని ఇస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గిస్తాయి.

# గూగుల్ ఆఫీస్‌లో మళ్లీ నల్లుల బెడద..

## ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్




న్యూయార్క్ నగరం లోని గూగుల్ కార్యాలయం లో మరోసారి నల్లుల బెడద తలెత్తింది. దాంతో ఆ కార్యాలయం తాత్కాలికంగా మూతపడింది. ఉద్యోగులందరూ వర్క్ ఫ్రమ్ హెూమ్ చేయాలని కంపెనీ మెయిల్ పెట్టింది. నల్లుల బెడదను పరిష్కించే వరకు ఉద్యోగులు ఆఫీసుకు రావద్దని సూచించింది. మాన్ హట్టన్ చెల్సియా క్యాంపస్‌లోని ఆఫీసులో ఇటీవల నల్లుల బెడద పెరిగిపోయిందని, వాటిని నిర్మూలించేందుకు ఆఫీసును తాత్కాలికంగా మూసివేస్తున్నామని గూగుల్ సంస్థ తెలిపింది. ఈ నెల 19న ఆఫీసును మూసివేసి నల్లుల నివారణకు చర్యలు చేపట్టింది. సోమవారం నుంచి ఆయా ఉద్యోగులు తిరిగి కార్యాలయానికి వచ్చేందుకు అనుమతి ఇచ్చింది. ఉద్యోగులలో ఎవరికైనా దురద లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని కంపెనీ మెయిల్ చేసింది. పనిచేసే ప్రాంతంలో ఎక్కడైనా నల్లులు కనిపిస్తే తెలుపాలని కోరింది. ఆఫీసులో పెద్ద సంఖ్యలో జంతువుల బొమ్మలు ఉంచడం వల్లే నల్లులు వ్యాపించి ఉండవచ్చని కార్యాలయ వర్గాలు భావిస్తున్నాయి. కాగా 2010లో కూడా ఇదేవిధంగా నల్లుల బెడదతో గూగుల్ కార్యాలయం తాత్కాలికంగా మూతపడింది.

# గాలి కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారా..? గాలిని శుభ్రం చేసే ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోండి..!



ప్రపంచం రోజు రోజుకీ అన్ని రంగాల్లోనూ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో మరో వైపు అంతే వేగంగా కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అన్ని దేశాలను కాలుష్య సమస్య ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా గాలి కాలుష్యం రోజు రోజుకీ తీవ్ర రూపం దాలుస్తోంది. దీంతో కాలుష్యభరితమైన గాలిని పీలుస్తున్న ప్రజలు అనేక రకాల వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. ఒకప్పుడు కేవలం నగరాల్లో మాత్రమే ఉండే కాలుష్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించింది. దీని వల్ల ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే కాలుష్యం లేని స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడం కష్టంగా మారింది. అయితే గాలి కాలుష్యాన్ని అరికట్టాలంటే అందుకు మొక్కలను పెంచడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలోనే కొన్ని రకాల మొక్కలను ఇంట్లో పెంచడం వల్ల గాలి కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు. గాలి శుభ్రంగా మారుతుంది. స్వచ్ఛమైన గాలిని పీల్చవచ్చు. దీంతో ఎలాంటి రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.

### బోస్టన్ ఫెర్న్, స్పైడర్ ప్లాంట్..

బోస్టన్ ఫెర్న్ అనేక మొక్కను ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది గాలిలో ఉండే ఫార్మాల్డిహైడ్ వంటి కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రం చేస్తుంది. అలాగే గాలిలో ఉండే బెంజీన్, జైలీన్ వంటి సమ్మేళనాలను సైతం నిర్మూలిస్తుంది. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం చాలా సులభం. దీనికి వారంలో ఒకసారి నీటిని పోస్తే చాలు, చాలా సులభంగా పెరుగుతుంది. అలాగే స్పైడర్ ప్లాంట్ అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్క గాలిలో ఉండే కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రంగా మారుస్తుంది. ఈ మొక్కలను చాలా సులభంగా ఇంట్లో పెంచుకోవచ్చు. వీటి సంరక్షణ కూడా చాలా సులభమే. కిటికీల వద్ద లేదా ఎండ తగిలేలా ఈ మొక్కలను పెంచాల్సి ఉంటుంది. దీంతో ఇవి సులభంగా పెరుగుతాయి.

### వీపింగ్ ఫిగ్, పీస్ లిల్లీ..

వీపింగ్ ఫిగ్ అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్కలను చక్కగా సంరక్షిస్తే 2 అడుగుల నుంచి 10 అడుగుల ఎత్తు వరకు పెరుగుతాయి. వీటిని కూడా చాలా సులభంగా పెంచవచ్చు. పెద్దగా సమయం కేటాయించాల్సిన పని కూడా ఉండదు. ఇంట్లో లేదా ఇంటి బయట ఈ మొక్కలను పెంచవచ్చు. అయితే సూర్యరశ్మి తగిలేలా ఈ మొక్కలను పెంచాల్సి ఉంటుంది. ఒకసారి ఈ మొక్కకు నీటిని పోస్తే పూర్తిగా తడి ఆరిపోయే వరకు నీటిని పోయాల్సిన పని ఉండదు. అందువల్ల చాలా సులభంగా ఈ మొక్కలు పెరుగుతాయి. ఈ మొక్కలను ఇంట్లో పెంచుకుంటే గాలి శుభ్రంగా మారుతుంది. స్వచ్ఛమైన గాలిని పీల్చవచ్చు. అదేవిధంగా గాలిని శుభ్రం చేయడంలో పీస్ లిల్లీ అనే మొక్క కూడా మేలు చేస్తుంది. ఇది కేవలం గాలిని శుభ్రం చేయడం మాత్రమే కాదు, అందమైన పూలను కూడా పూస్తుంది. ఇవి సువాసనను వెదజల్లుతాయి. గాలిలో ఉండే కాలుష్య కారకాలు, ఆర్గానిక్ సమ్మేళనాలను ఈ మొక్కలు తొలగిస్తాయి. ఈ మొక్కలను చాలా సులభంగా పెంచవచ్చు.

### ఇంగ్లిష్ ఐవీ..

ఇంగ్లిష్ ఐవీ అనే మొక్క కూడా గాలిలో ఉండే కాలుష్య కారకాలను తొలగించి గాలిని శుభ్రంగా మారుస్తుంది. దీన్ని అలంకరణ కోసం కూడా పెంచుకోవచ్చు. కానీ సూర్యరశ్మి తగిలేలా ఈ మొక్కను పెంచాల్సి ఉంటుంది. నీళ్లను తరచూ పోయాల్సిన పని ఉండదు. ఎప్పుడో ఒకసారి నీళ్లను పోసినా చాలు, చాలా సులభంగా ఈ మొక్క పెరుగుతుంది. ఇలా ఆయా రకాల మొక్కలు గాలిని శుభ్రం చేయడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. గాలి కాలుష్యాన్ని తొలగిస్తాయి. మనకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా రక్షిస్తాయి. అయితే కొన్ని రకాల మొక్కలు అలర్జీని కలిగించే స్వభావాన్ని కలిగి ఉంటాయి. కనుక అలర్జీలు ఉన్నవారు లేదా పిల్లలు ఉన్నవారు.

# ఉపన్యాస తోరణం సమాజ దర్పణం




దేవులపల్లి రామానుజరావు ఓ విలక్షణ సాహితీ స్రష్ట. అనేక ఉన్నత పదవులను అలంకరించినా భేషజాలు లేని నిరాడంబర వ్యక్తిత్వం. సారస్వత పరిషత్తును శ్వాసగా చేసుకొని జీవించిన సారస్వత మూర్తి. రామానుజరావు అనేక పుస్తకాలు రాశారు. వాటిలో 'పచ్చ తోరణం', 'నవనీతము', 'నా సాహిత్యోపన్యాసాలు', 'ఉపన్యాస తోరణం' పేరెన్నిక గన్నవి. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామానుజరావు మంచి వక్త గూడా. 1979, 80, 81 సంవత్సరాలలో కొన్ని సాహిత్య సభల్లోనూ, ఆకాశవాణిలోనూ వివిధ సంస్థల తరఫున బొంబాయి, నెల్లూరు, విశాఖపట్టణం, కరీంనగర్, హైదరాబాద్ మున్నగు పట్టణాలలో వారు చేసిన ప్రసంగాల సమాహారమే 'ఉపన్యాస తోరణం' అనే పుస్తకం. ఈ పుస్తకంలో 'భారత స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన, 'స్వర్గీయ చలం', 'నేను గుర్తించిన తిక్కన', 'నేను దర్శించిన పోతన', 'తెలుగులో తొలి సమాజ కవులు', 'అఖిల భారత తెలుగు రచయితల (ఏడవ) మహాసభలు', 'తెలుగులో వెలువడిన స్వీయ చరిత్రలు', 'ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమము-కొన్ని జ్ఞాపకాలు' అనే ప్రసంగ పాఠాలు పొందుపరచబడి ఉన్నాయి. తెలుగు ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జీవితాన్ని ప్రభావితం చేసిన తెలుగు పత్రికలకు, పత్రికా రచనకు వందేండ్ల పైబడిన చరిత్ర ఉంది. సమాజ, దేశ పురోగతిలో అవి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. స్వాతంత్ర్యానికి పూర్వం తెలుగులో పత్రికా రచన గూర్చి బొంబాయిలో స్వర్గీయ దేశోద్ధారక, కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మారక సభలో 'తెలుగు పత్రికా రచన- దాని వికాసము' అనే అంశంపై మాట్లాడుతూ, తెలుగుదేశాన్ని మేలుకొల్పిన మహనీయులలో వీరేశలింగం ప్రక్కన నిలిచే వ్యక్తి నాగేశ్వరరావు అంటారు రామానుజరావు. సంపాదించినదంతా ప్రజోపయోగ కార్యక్రమాలకు వెచ్చించి, గాంధీ చేత 'విశ్వదాత' అని పేరొందినవాడు. తెలుగు భాషా సంస్కృతులకు ఆ రోజులలో వెన్నెముకగా ఉండి, భాషా సేవ చేసిన మహనీయుడు. అయితే, దేశంలోని అన్ని భాషల్లో వలె తెలుగులో కూడా పత్రికలను స్థాపించి నిర్వహించిన ఘనత క్రైస్తవ మిషనరీలదేనంటారు రామానుజరావు. అందుకేనేమో తెలుగులో అచ్చయిన మొట్టమొదటి పుస్తకం 'బైబిల్'. అయితే పత్రికల ద్వారా ఉత్తేజితులై ప్రజలలో జాతీయ భావాలు, స్వాతంత్ర్య కాంక్షలూ వ్యాప్తి చెందుతాయన్న భయంతో వలస ప్రభుత్వం పత్రికలను నిరుత్సాహపరిచి నీరుగార్చిందంటారు రామానుజరావు. 1902లో క్రిష్ణా డిస్ట్రిక్ట్ అసోసియేషన్ పక్షాన మచిలీపట్నంలో ప్రారంభమైన 'కృష్ణా' పత్రికతో తెలుగు పత్రికారంగంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయం ప్రారంభమైంది. దాసు నారాయణరావు అనే మిత్రునితో కలిసి న్యాయవాది అయిన దేశభక్త కొండా వెంకటప్పయ్య ఈ పత్రిక సంపాదకులు. ఈ పత్రిక వందేమాతరం ఉద్యమాన్ని బలపర్చడమే కాకుండా, రైతుల హక్కుల కోసం పోరాడటం, ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడం వంటి చర్యలతో ప్రజాభిమానం చూరగొన్నది. తదనంతరం గొప్ప విద్వాంసుడు, సాహిత్య విమర్శకుడు కళోపాసకుడు అయిన ముట్నూరు కృష్ణారావు సంపాదకత్వంలో ఈ పత్రిక వెలువరించిన స్వాతంత్ర్య భావాలు ప్రజలను ఉత్తేజపరిచినవంటారు. ఎందరో దేశ నాయకులను సృజిస్తూ వెలువడిన ఈ పత్రిక అనతికాలంలోనే యువకులకు, రచయితలకు, కళోపాసకులకు నూతనోత్సాహాన్నిచ్చింది. ఇకపోతే, నిజాం నిరంకుశ పదఘట్టనల కింద నలిగిపోతున్న తెలంగాణ ప్రాంతంలో 1920లో రెండు పత్రికలు వెలువడ్డాయి. ఒకటి వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామం నుంచి వెలువడిన 'తెనుగు' పత్రిక, రెండవది నల్లగొండ నుంచి వెలువడిన 'నీలగిరి' పత్రిక. 'తెనుగు' పత్రిక సంపాదకులు ఒద్దిరాజు సీతారామ చంద్రరావు, ఒద్దిరాజు రాఘవ రంగారావు సోదరులు. వీరిద్దరూ తమ బహుముఖ ప్రతిభతో, సంస్కృతాంధ్ర భాషలలోనే గాక, ఉర్దూ, ఇంగ్లీష్, పార్సీ భాషలలో ఆరితేరి ఇంకా ఆయుర్వేద, యునాని వైద్యంలోనూ, సాంకేతిక పరిజ్ఞానంలోనూ తమ ప్రావీణ్యం కనబరిచిన ప్రజ్ఞావంతులు. ఎన్నో ఒడిదుడుకులనెదుర్కొని, జాతీయ భావాలతో, సాహిత్యాభిలాషతో, స్వతంత్ర కాంక్షతో, దేశభక్తితో వీరు వెలువరించిన 'తెనుగు' పత్రికకు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందంటారు. 'నీలగిరి' పత్రికకు షబ్నవీస్ నరసింహారావు సంపాదకులు. తెలంగాణను జాగృతం చేయడానికి వెలువడిన మొట్టమొదటి పత్రికలు ఈ రెండు కాగా, తదుపరి హైదరాబాద్ నుంచి సురవరం ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో వెలువడిన 'గోలకొండ' పత్రిక విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఆ తర్వాత తెలంగాణలో సుజాత, దీనబంధు, దక్కన్ కేసరి, తెలుగు తల్లి, విభూతి, దివ్యవాణి, తరుణ వంటి అనేక పత్రికలు వెలువడ్డాయని చెప్తూ, 'తెలుగుతల్లి' పత్రికకు రాచమళ్ళ సరస్వతీదేవి అనే విదుషీమణి, దేశభక్తురాలు సంపాదకులుగా పనిచేశారని చెప్పినప్పుడు అప్పటి సామాజిక స్థితిలో స్త్రీలు కూడా ఈ పవిత్ర యజ్ఞంలో పాలు పంచుకున్నారని తెలిసి మనసు గర్వంతో ఉప్పొంగుతుంది. ఇంకా 'భాగ్యనగర్' అనే వారపత్రిక, 'తెలంగాణ', 'మీజాన్' అనే దినపత్రికలు మాత్రమే గాక, 'శోభ' అనే సాహిత్య మాసపత్రిక తెలంగాణ ప్రాంత విద్య, వైజ్ఞానిక భాషా వికాసానికి తమ వంతు పాత్ర పోషించాయని రామానుజరావు మాటల ద్వారా తెలుస్తున్నది. చలం మరణించిన సందర్భంలో ఆకాశవాణి హైదరాబాద్ నుంచి చేసిన ప్రసంగంలో, చలం గురించి రామానుజరావు మాట్లాడిన మాటలు చలాన్ని ఓ గొప్ప సాహితీవేత్తగా చూపడమే కాక చలం ఆదర్శ, విప్లవ, ఆలోచనా పంథాను సమర్థించడం ఇక్కడ గమనార్హం. ముఖ్యంగా, స్త్రీ పక్షపాతి అయిన చలం 'మానవ సమాజంలో స్త్రీలు భాగమే అంటూ, స్త్రీకి మనసుందిబీ స్త్రీకి మేధ ఉందిబీ స్త్రీకి కోరికలున్నాయి, వాటిని పురుష సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంద'ం టూ తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పిన చలంను గూర్చి సానుకూల దృక్పథంతో మాట్లాడిన రామానుజరావు మానవీయ కోణం ఈ ప్రసంగంలో సుస్పష్టం. అందుకే చలం సాహిత్యంలో రస సృష్టితో పాటు తాత్వికమైన హేతువాద దృష్టి గోచరిస్తుందని చలం సాహిత్య స్వరూపాన్ని పేర్కొన్న విమర్శకులతో ఏకీభవిస్తారు రామానుజరావు. నెల్లూరులో తిక్కన తిరునాళ్లలో పాల్గొన్నప్పుడు 'నేను గుర్తించిన తిక్కన' అన్న అంశంపై ప్రసంగిస్తూ తిక్కన తమ స్వస్థలం వరంగల్‌కు వచ్చిన సందర్భాన్ని స్మరించుకుంటూ చాలా సంవత్సరాల క్రితం తాను కవిత్వం రాసే రోజుల్లో రాసుకున్న మాటలను..

**'తిక్కనా మాత్యుండు తెలుగు దేశపు రాజు**
**కలసి మాటాడిన కొలువిదేమో'**
**'అల్లుని స్వేచ్ఛకై నెల్లూరి నెరజాణ**
**పఠియించెనిచటనే భారతంబు'**

అని ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తుచేసుకుంటారు రామానుజరావు. నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలించిన మనుమసిద్ధికి ముఖ్యమంత్రిగా ఉన్న తిక్కన సోమయాజి ఆయనకు ఆంతరంగికుడు, ఆప్తుడు కూడా. తిక్కన తన 'నిర్వచనోత్తర రామాయణం'ను మనుమసిద్ధికి అంకితమిచ్చాడు. అప్పటికే కాకతీయ రాజులు దాదాపుగా తెలుగు దేశాన్నంతా తమ అధీనంలోకి తీసుకున్నారు. ముఖ్యంగా, కాకతీయ ప్రభువు గణపతి దేవుని పరిపాలన తెలుగు వారిలో జాతీయాభిమానాన్ని పాదుకొల్పింది. ఆయన రాజధాని 'ఏకశిలా నగరం'గా ప్రసిద్ధి పొందింది. ఈ పరిస్థితులలో తిక్కన బయ్యనలు దండయాత్ర గావించి తిరిగి మనుమసిద్ధికి పట్టంగట్టారు. మనుమసిద్ధి రాజ్యాన్ని తిరిగి అతనికి ఇప్పించడానికి సహాయం అర్థిస్తూ తిక్కన సోమయాజి గణపతిదేవుని వద్దకు ఓరుగల్లు వచ్చాడట. ఓరుగల్లులో ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించినట్టు 'సిద్ధేశ్వర చరిత్ర' ద్వారా తెలుస్తుంది. తన జ్ఞాన సంపదతో, వాగ్ధాటితో ఓరుగల్లులో బౌద్ధ పండితులతో చర్చలు గావించి వారిని ఓడించి గణపతి దేవుని ప్రశంసలు పొంది ఆయన సహాయంతో తిరిగి నెల్లూరుకు వచ్చి మనుమసిద్ధిని పట్టాభిషిక్తుని గావిస్తాడట తిక్కన సోమయాజి. ఇదిలా ఉంటే, వేంగీ దేశమును పాలించిన రాజ రాజనరేంద్రుని ఆస్థాన కవి నన్నయ, రాజు ప్రేరణ చేత భారత రచన ప్రారంభించాడు. అయితే సుమారు రెండున్నర పర్వాలు రాసి ఆయన మరణించాడు. తర్వాత ఈ భారతాన్ని రచించడానికి ఎవ్వరూ ముందుకురాలేదు. ఈ బాధ్యతను తిక్కనా మాత్యుడు చేపట్టి విజయవంతంగా పూర్తిచేసి సారస్వత ప్రపంచంలో కవిరాజుగా నిలిచాడని రామానుజరావు వివరిస్తారు. ఇంతటి మహత్తర కార్యాన్ని నిర్వహించిన తిక్కన తనను గూర్చి ఎంత వినయపూర్వకంగా చెప్పుకున్నప్పటికీ ఆనాటి సమాజంలో ఆయనకు లభించిన గౌరవం అపూర్వం అని అభిప్రాయపడుతారు ఉపన్యాసకులు. (ఇంకా ఉంది..)

# అతడు ఉరిని జయించాడు




తెలంగాణ పోరాటాల గడ్డ. నాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ఆ తర్వాత భూస్వాములపై జరిగిన శ్రామిక, రైతు పోరాటాలు చరిత్రలో నిలిచాయి. స్వతంత్ర భారతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అందరూ చూశారు. ఈ పోరాటాల సమయంలో తెలుగు సాహిత్యం, ముఖ్యంగా తెలంగాణ సాహిత్యం తన ప్రత్యేక పాత్రను పోషించింది. దీన్ని ఎవరూ తిరస్కరించలేరు. స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ చేసిన పోరా టం ఎవరూ మరిచిపోలేరు. ఈ పోరాటాలన్నింటికీ సాహిత్యమే నేపథ్యంలా నిలిచింది. అలాంటి తెలంగాణ గడ్డ మీద ఓ దళిత బహుజనుడి పోరాట గాథ ముందుగా హిందీలో 'ఫాన్సీ' (ఒక బహుజనుడి ఆత్మకథ-1918)గా వచ్చింది. తర్వాత డాక్టర్ కారం శంకర్ చేసిన తెలుగు అనువాదం 'ఉరికంబం నీడలో' కొద్దిరోజుల కిందట ఆవిష్కరించబడింది. ఈ పుస్తకం చాకలి కులానికి చెందిన కె.రాజన్న ఆత్మకథ. ఆదిలాబాద్ జిల్లాలోని ఒక కుగ్రామంలో భూస్వాములు దమనకాండ సాగించడం, మహిళలపై అత్యాచారాలు ఆయన జీవితానికి నేపథ్యంగా ఉన్నాయి. దౌర్జన్యాన్ని సహించలేని రాజ న్న తప్పనిసరి పరిస్థితుల్లో కత్తి పట్టాల్సి వచ్చింది. ఆత్మరక్షణ ప్రయత్నంలో ఒక ప్రాణం బలైంది. తర్వాత కోర్టులు, ఉరికంబాలు, యావజ్జీవితాలూ, క్షమాభిక్షతో విడుదల కావడాలూ ఇదీ క్రమానుగతమైన ఘటనల పరంపర. రాజన్న జీవితం నిప్పుల కొలిమిలో కాకలు దీరింది. చాకిరేవుకు వెళ్తున్న సమయంలో తన భార్యతో భూస్వామి అసభ్యంగా ప్రవర్తిస్తాడు. విషయం తెలుసుకున్న రాజన్న దొరను నిలదీస్తాడు. ఇది దొరకు కోపం తెప్పిస్తుంది. రాజన్నపై దాడి చేయాలని నిర్ణయించుకుంటాడు. దొర రాజన్నపై దాడి చేస్తాడు. కానీ, ఆ దాడిలో రాజన్నకు బదులు దొర చనిపోతాడు. ఊరి ప్రజలంతా మొదట రాజన్న చనిపోయాడనుకుంటారు. అంతేకాదు, మొదట ఆ శవంపై పడి రాజన్న భార్య ఏడుస్తుంది కూడా. దీపం వెలుతురులో చూస్తే చచ్చిపడి ఉన్నది దొర అని తెలుస్తుంది. ఆ తర్వాత పోలీసులు, న్యాయస్థానాలూ, జైళ్లూ రాజన్నను చుట్టుముట్టాయి. 'ఇతడు ఒక ప్రమాదకరమైన వ్యక్తి. ఇతడు జీవించి ఉండటం ఈ సమాజానికి సురక్షితం కాదు. అందువల్ల ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 ప్రకారం ఇతడిని చనిపోయేంతవరకు ఉరితీయాలి' (పేజీ 31) అని జడ్జి తీర్పు చెప్పాడు. ముషీరాబాద్ జైల్లో ఉన్నప్పుడు రాజన్న తండ్రి కొడుకుని ఉరి తీశారనుకొని గుండు గీసుకొని పిండ ప్రదానం చేశాడు. ఉరి తీయటానికి ముందే పెళ్లి చేసుకుంటానని భార్య అంటే రాజన్న ఒప్పుకొన్నాడు. దాంతో ఆమె వేరే పెళ్లి చేసుకుంది. రాజన్న ఉరిశిక్షను హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్షగా మార్చింది. ముషీరాబాద్ నుంచి రాజన్న చంచల్‌గూడ జైలుకు మారాడు. అక్కడే చదువు మీద ధ్యాస పెట్టాడు. అంతకుముందు 6వ తరగతి వరకు చదువుకున్న రాజన్న జైల్లో విద్యాభ్యాసం కొనసాగించాడు. 1990లో ఎన్టీఆర్ ప్రభుత్వం రాజన్నకు క్షమాభిక్ష ప్రసాదించింది. విడుదలైన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేసి ఓ ప్రముఖ హిందీ పత్రికలో చేరాడు. మళ్లీ పెండ్లి చేసుకున్నాడు. పిల్లలను చదివించాడు. పెంచి పెద్ద చేశాడు. ఇప్పటికీ రచనా వ్యాసంగం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇదీ క్లుప్తంగా రాజన్న జీవితం. దీన్ని తనకు బాగా అలవాటైన హిందీలో 'ఫాన్సీ' పేరుతో రాశాడు. రాజన్న జీవితం ఆద్యంతం స్ఫూర్తిమంతమైన పోరాటాల మయం. 144 పేజీల పుస్తకంలో 16 ఫొటోలున్నాయి. దీన్ని ఎమెస్కో వారు ప్రచురించారు. ఎమెస్కో సంపాదకులు డాక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి, నిఖిలేశ్వర్, అల్లం రాజయ్య, యాటకర్ల మల్లేశ్, అనువాదకులు కారం శంకర్ ముందుమాటలు, పుస్తక రచయిత సందేశాలు అందరినీ ఆలోచింపజేస్తాయి. ఒక్క మాటల్లో చెప్పాలంటే ప్రతి ఒక్కరూ చదవాలసిన పుస్తకం.

# మీ చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేసే నెయ్యి.. ఎలా ఉపయోగించాలంటే..?



నెయ్యిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని నేరుగా తింటారు లేదా వంటల్లో వేస్తారు. నెయ్యిని కలిపి అన్నంతోపాటు తింటే ఎంతో రుచిగా ఉంటుంది. ఉత్తరాది వారు నెయ్యిని చపాతీలపై రాసి కూడా తింటారు. నెయ్యితో చాలా మంది ఎక్కువగా తీపి వంటకాలను చేస్తుంటారు. అవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే ఆయుర్వేద ప్రకారం నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి వ్యాధులు రాకుండా చూస్తాయి. శరీరాన్ని సంరక్షిస్తాయి. అయితే ఆరోగ్యపరంగానే కాక సౌందర్య పరంగా కూడా నెయ్యి మనకు అనేక లాభాలను అందిస్తుంది. నెయ్యిని పలు విధాలుగా ఉపయోగించడం వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది.

### నల్లని వలయాలకు..

కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తొలగించేందుకు గాను నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు ఏం చేయాలంటే కొద్దిగా నెయ్యిని తీసుకుని రాత్రి పూట నిద్రించే ముందు నల్లని వలయాలపై నెమ్మదిగా రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. అయితే రాత్రి పూట వద్దనుకునేవారు ఉదయం కూడా రాయవచ్చు. రాసిన తరువాత 2 నుంచి 3 గంటలపాటు వేచి ఉండాలి. తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. చలికాలంలో పెదవులు సహజంగానే పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. అలాంటి వారు రాత్రి పూట పెదవులకు కొద్దిగా నెయ్యి రాస్తే మేలు జరుగుతుంది. రాత్రి పూట పెదవులకు నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తాయి. పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి.

### శరీరానికి రాస్తే..

స్నానం చేయడానికి ముందు కొద్దిగా నెయ్యిని శరీరానికి లేదా ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. ఇలా చేస్తుంటే చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. పొడిబారిన చర్మం ఉన్నవారికి ఈ చిట్కా ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే కొద్దిగా నెయ్యి తీసుకుని అందులో కాస్త శనగపిండి, పాలు వేసి కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంలో కళ పెరుగుతుంది. కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు, ముడతలు తొలగిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

### ముఖ సౌందర్యానికి..

గాయాలు, పుండ్లను తగ్గించేందుకు కూడా నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట గాయాలు, పుండ్లపై కాస్త నెయ్యి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే అవి త్వరగా మానుతాయి. ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటాయి. అలాగే నెయ్యిని, తేనెను కలిపి మిశ్రమంగా చేసి ముఖానికి రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా నెయ్యిని ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# రైతుల కోసం కేంద్రం అదిరిపోయే స్కీమ్..

# ప్రతీ నెలా అకౌంట్లోకి డబ్బులు.. అప్లై చేసుకుంటే చాలు..



కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకాన్ని రైతుల కోసం అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చు. సెలార్ పంపుసెట్లను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వానికి విద్యుత్‌ను విక్రయించవచ్చు. డిస్కంలు ఈ విద్యుత్‌ను కొనుగోలు చేస్తాయి. ఈ పథకం కింద రైతులు ఎలా లబ్ది పొందాలంటే.. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. వివిధ పథకాల ద్వారా నేరుగా నగదు బదిలీ చేయడంతో పాటు ఎరువులు, వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీ అందిస్తున్నాయి. అలాగే తక్కువ వడ్డీకే బ్యాంకుల నుంచి రుణాలు అందించేలా ప్రయత్నం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా 5 ఎకరాల్లోపు పోలం ఉన్న రైతులకు ప్రతీ ఏడాది రూ.6 వేల సాయం అందిస్తోంది. హోలీ సందర్భంగా 22వ విడతకు సంబంధించి రూ.2 వేల నగదు రైతుల అకౌంట్లో కేంద్రం జమ చేయనుందని తెలుస్తోంది. అయితే రైతుల కోసం కేంద్రం మరో కూడా అమలు చేస్తోంది. అదే పీఎం కుసుమ్. అసలు ఈ పథకం బెనిఫిట్స్ ఏంటి.. ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? అనే విషయాలు తెలుసుకుందాం.

**60 శాతం వరకు సబ్సిడీ**

పీఎం కుసుం పథకం ద్వారా సోలార్ పెంపుసెట్లపై రైతులకు 60 శాతం కేంద్రం సబ్సిడీ అందిస్తోంది. ఇక 30 శాతం బ్యాంకు నుంచి లోన్ ఇప్పిస్తోంది. ఇక మిగతా 10 శాతం సొమ్మును రైతులు చెల్లించి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ పంపుసెట్ల ద్వారా మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి రైతులు లక్షల్లో ఆదాయం పొందవచ్చు. పంట సాగుకు ఉపయోగపడటమే కాకుండా రైతులు వీటి ద్వారా ఏళ్ల పాటు ఆదాయం పొందవచ్చు. 2026 మార్చి నాటికి 34,800 మెగావాట్ల సోలార్ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా కేంద్ర ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

**అర్హతలు..**

రైతులు -రైతు సంఘాలు -సహకార సంఘాలు -నీటి వినియోగదారుల సంఘాలు -గ్రామ పంచాయతీలు

**దరఖాస్తు ఎలా అంటే..**

పీఎం కుసుమ్ అధికారిక వెబ్ సైట్‌కు వెళ్లండి -రిజిస్ట్రేషన్ ఫారంపై క్లిక్ చేయండి -అన్ని వివరాలను పూర్తి చేయండి -డిక్లరేషన్ బాక్స్‌ను క్లిక్ చేయండి -సబ్‌మిట్‌పై క్లిక్ చేయండి -ఆ తర్వాత లాగిన్‌పై క్లిక్ చేయండి -అప్లికేషన్ పూర్తి చేసి డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేయండి

**ఈ డాక్యుమెంట్స్ అవసరం**

ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ నెంబర్, పాస్ పోర్ట్ సైజు ఫోటో, డిక్లరేషన్ ఫామ్, బ్యాంక్ పాస్ బుక్, ల్యాండ్ డాక్యుమెంట్

**ఆదాయం లక్షల్లోనే**

ఉదాహరణకు ఒక మెగావాట్ కెపాసిటీ సోలార్ ప్లాంట్ రైతులు ఏర్పాటు చేసుకుంటే.. దాని నుంచి రోజుకు దాదాపు 4,500 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్‌ను రాష్ట్రంలోని డిస్కమ్‌లు 25 ఏళ్ల పాటు కొనుగోలు చేస్తాయి. ఇందుకు ముందుగానే రైతులతో డిస్కంలు ఒప్పందం చేసుకుంటాయి. ఒక యూనిట్‌కు రూ. 3.13 చొప్పున రైతులు పొందవచ్చు. అంటే రోజుకు రూ.14 వేల వరకు ఆదాయం పొందవచ్చు. ఇలా 25 ఏళ్ల పాటు అంటే లక్షల్లో ఆదాయం వస్తుంది.

# వాట్సప్ వాడేవారందరికీ షాకింగ్ న్యూస్..

# మీ ఫోన్‌లో ఇది లేకపోతే వాట్సప్ బంద్.. రెండు రోజులే టైమ్..










వాట్సప్, టెలిగ్రాం లాంటి యాప్స్ లాంటి యాప్స్ వాడుతున్నారా.. అయితే మార్చి 1 నుంచి నిబంధనలు పూర్తిగా మారనున్నాయి. ఇక నుంచి వాట్సప్ వాడాలంటే తప్పనిసరిగా ఫోన్‌లో సిమ్ కార్డు ఉండాల్సిందే. ఇక టెలిగ్రాం లాంటి యాప్స్ వాడాలన్నా అంతే రూల్స్ ఉంటాయి.

మరో రెండు రోజుల్లో మార్చి నెల వచ్చేస్తోంది. కొత్త నెల వస్తుండటంతో ప్రజలను ప్రభావితం చేసే పలు మార్పులు అమల్లోకి వస్తున్నాయి. వీటి గురించి ముందే అవగాహన పొంది ఉండాల్సిన అవసరముంది. మార్చి 1 నుంచి వాట్సప్, టెలిగ్రాం లాంటి యాప్స్‌కు సంబంధించి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అదేంటంటే.. మీ ఫోన్‌లో సిమ్ లేకపోతే బంద్ కానున్నాయి.

**1 / 5**

ఈ క్రమంలో మార్చి 1 నుంచి వాట్సప్‌కు సిమ్ కార్డ్ బైండింగ్ నిబంధన అమల్లోకి రానుంది. దీంతో ఫోన్‌లో సిమ్ లేకపోతే మీరు ఇక వాట్సప్ వాడలేరు. వాట్సప్ ఆటోమేటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఇప్పటివరకు సిమ్ ఒక ఫోన్‌లో ఉన్నా.. వేరే ఫోన్‌లో వాట్సప్ వాడుకునే సౌకర్యం అందుబాటులో ఉండేది.

**2 / 5**

వాట్సప్ లాంటి సోషల్ మీడియా యాప్స్‌కు సిమ్ బైండింగ్ నిబంధనను కేంద్రం టెలికాం విభాగం తప్పనిసరి చేసింది. అక్రమాలకు అరికట్టేందుకు, సైబర్ నేరాలను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది నవంబర్‌లో ఈ ప్రకటన చేయగా.. అమలు చేసేందుకు సోషల్ మీడియా సంస్థలకు ఫిబ్రవరి 28 వరకు గడువిచ్చింది. ఆ గడువు రేపటితో ముగియనుంది.

**3 / 5**

కానీ ఇక నుంచి మీరు వాట్సప్ వాడాలంటే సిమ్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే. లేకపోతే యాప్ ఆగిపోతుంది. ఇక వాట్సప్ వెబ్ కూడా ప్రతీ 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ అయిపోనుంది. ఇక ఫోన్ నుంచి సిమ్ కార్డు తీసివేసినా యాప్స్ పనిచేయవన్నమాట. మళ్లీ వాడాలంటే సిమ్ కార్డు



వేసుకోవాల్సి ఉంటుంది

**4 / 5**

ప్రస్తుతం యాప్ ఇన్‌స్టాలేషన్ సమయంలో మాత్రమే ఫోన్‌లో సిమ్ కార్డు ధృవీకరణను అడుగుతున్నాయి. ఒకసారి ఈ ధ్రువీకరణ ప్రాసెస్ అయ్యాక సిమ్ లేకపోయినా వాట్సప్, టెలిగ్రామ్, అరట్టై లాంటి సోషల్ మీడియా యాప్స్ పనిచేస్తున్నాయి. దీని వల్ల సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను ఉపయోగించి అక్రమాలకు పాల్పడం ఈజీగా మారింది. ఈ సిమ్ బైండింగ్ నిబంధన వల్ల అక్రమాలు ఆగిపోనున్నాయి.

# మార్చి 1 నుంచి పెరగనున్న వీటి ధరలు..

# ఒకేసారి రూ.2,500 పెంపు.. ఇక బాదుడు తప్పదు..



కొత్త స్మార్ట్ ఫోన్ కొనాలని చూస్తున్నారా..? అయితే మీకు షాకింగ్ న్యూస్.. మార్చి 1వ తేదీ నుంచి ధరలు పెరగనున్నాయి. కొన్ని ప్రముఖ కంపెనీల బ్రాండ్ల ధరలు భారీగా పెరగనున్నాయి. దీంతో కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునేవారికి షాక్ తగలనుంది. వీటి వివరాలు కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునేవారికి బిగ్ షాక్ తగిలింది. మార్చి 1వ తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ ధరలు పెరగనున్నాయి. దీంతో కొత్తగా స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేయాలనుకునేవారు తమ జేబు నుంచి మరింత ఎక్కువ ఖర్చు పెట్టాల్సిందే. ప్రముఖ బ్రాండ్ల స్మార్ట్‌ఫోన్ ధరలన్నీ మరో మూడు రోజుల్లో పెరగనున్నాయి. ఈ మేరకు స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ధరల పెంపుకు అంతా సిద్ధం చేసుకున్నాయి. ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్లు అయిన వివో, ఐక్యూఓ కంపెనీలు పలు మోడల్స్ ధరలను మార్చి 1 నుంచి పెంచనున్నాయి. ఈ రెండు కంపెనీలు ఇంకా అధికారికంగా ధరల పెంపును ప్రకటించలేదు. కానీ మెమెరీ కాంపోనెంట్ ఖర్చులు పెరగడంతో ధరలను పెంచుతున్నాయి. ర్యామ్, స్టోరేజ్ కాన్ఫిగరేషన్‌ను బట్టి రూ.1,500 నుంచి రూ.2,500 వరకు ఒక్కో స్మార్ట్‌ఫోన్‌పై పెరుగుదల ఉండొచ్చు.

**రూ.2500 పెంపు..?**

వివో టీ4 సిరీస్, ఐక్యూఓ జెడ్10 లైనప్‌లోని వివిధ స్టోరేజ్ వేరియెంట్ల ధరలు పెరగనున్నాయి. ప్రస్తుతం వివో టీ4 8జీబీం128జీబీ వేరియెంట్ ఫోన్ ధర రూ.22,999గా ఉండగా.. ఇది రూ.24,999కి పెరగనుంది. ఇక 8జీబీం256జీబీ వేరియెంట్ ధర రూ.24,999గా ఉండా.. ఇది రూ.26,999కి చేరుకోనుంది. ఇక 12జీబీం256జీబీ వేరియెంట్ ధర ప్రస్తుతం రూ.26,999గా కొనసాగుతుండగా.. ఇది రూ.28,999కి చేరనుంది. అంటే ప్రస్తుత ధరలపై రూ.2 వేలు పెరగనుంది. ఇక వివో టీ4ఆర్ ఫోన్ల ధరలు కూడా వేరియెంట్‌ను బట్టి రూ.1500 నుంచి రూ.2,500 వరకు పెరగనున్నాయి.

**ఇక ఐక్యూఓ ఫోన్ల ధరలు ఇలా..**

ఇక ఐక్యూఓ జెడ్ 10 ఫోన్ ధరల విషయానికొస్తే.. అన్ని వేరియంట్ల ఫోన్లపై రూ.2 వేలు పెరగనుంది. ప్రస్తుతం 8+దీ ం 128+దీ మోడల్ ధర రూ. 24,999గా ఉండగా.. 8+దీ ం 256+దీ వెర్షన్ ధర రూ. 26,999 వద్ద కొనసాగుతోంది. ఇక 12+దీ ం 256+దీ కాన్ఫిగరేషన్ ధర రూ. 28,999 వద్ద కొనసాగుతోంది. ఇక ఐక్యూఓ జెడ్ 10ఆర్ ఫోన్ల ధరలు కూడా పెరగనున్నాయి. ఇక జెడ్ 10ఎక్స్ ధరల్లో కూడా పెంపు నమోదు కావొచ్చు. 6+దీ ం 128+దీ వేరియంట్ రూ. 1,500 పెరిగి రూ. 16,999 కి చేరుకోవచ్చని తెలుస్తోంది. అటు 8+దీ ం 128+దీ, 8+దీ ం 256+దీ వేరియెంట్ ఫోన్ ధరలు రూ. 2,500 పెరిగి రూ. 18,999, రూ. 20,999 కి చేరుకోవచ్చని సమాచారం. ఈ రెండు స్మార్ట్ ఫోన్లు ప్రముఖ బ్రాండ్లుగా ఉండటంతో.. ప్రపంచవ్యాప్తంగా వీటి ధరలు పెరగనున్నాయి. దీంతో స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసేవారిపై మరింత భారం పడనుందని చెప్పవచ్చు.

# మహిళలకు బంపర్ ఆఫర్.. పది పాసైతే చాలు..

# నెలకు రూ.7 వేల ఆదాయం.. ఇలా అప్లై చేసుకోండి..



ఇంటి వద్దే ఉంటూ.. మంచి ఉద్యోగం చేస్తూ స్థిరమైన నెలవారీ ఆదాయం పొందాలనుకుంటున్నారా అయితే LIC మీ కోసమే ఒక అద్భుతమైన అవకాశాన్ని తీసుకువచ్చింది. మహిళల ఆర్థిక సాధికారతను లక్ష్యంగా చేసుకుని ప్రవేశపెట్టిన బీమా సఖి యోజన ద్వారా నెలకు రూ.7,000 స్టైఫండ్‌తో పాటు కమీషన్ సంపాదించుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవడం ఎలా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. భారతీయ జీవిత బీమా సంస్థ మహిళల ఆర్థిక సాధికారతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త పథకాన్ని తీసుకువచ్చింది. బీమా సఖి యోజన పేరుతో ప్రారంభించిన ఈ పథకం ద్వారా మహిళలు ఇంటి వద్దనే ఉంటూ స్థిరమైన నెలవారీ ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. డిసెంబర్ 2024లో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు మారుమూల ప్రాంతాలకు కూడా బీమా సేవలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**ఏమిటీ బీమా సఖి పథకం?**

ఈ పథకంలో ఎంపికైన మహిళలకు LIC ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. వారు బీమా ఏజెంట్లుగా వ్యవహరిస్తూ, ప్రజలకు పాలసీల గురించి అవగాహన కల్పిస్తారు. ఈ ప్రక్రియలో వారికి స్టైఫండ్‌తో పాటు కమీషన్ కూడా లభిస్తుంది.

**అర్హతలు:**

కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
18 నుండి 70 సంవత్సరాల మధ్య ఉండాలి.
కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

**ఆర్థిక ప్రయోజనాలు:**

ఈ పథకం కింద ఎంపికైన మహిళలకు 3 సంవత్సరాల పాటు స్టైఫండ్ అందుతుంది.
మొదటి సంవత్సరం: నెలకు రూ.7,000 స్టైఫండ్.
రెండవ సంవత్సరం: నెలకు రూ.6,000 స్టైఫండ్. (మొదటి సంవత్సరంలో కనీసం 65 శాతం పాలసీలను పూర్తి చేస్తేనే ఇది వర్తిస్తుంది).
మూడవ సంవత్సరం: నెలకు రూ.5,000 స్టైఫండ్.
కమీషన్: స్టైఫండ్‌తో పాటు మొదటి సంవత్సరంలో రూ. 48,000 వరకు కమీషన్ (బోనస్ మినహా) పొందే అవకాశం ఉంది.

**దరఖాస్తు విధానం:**

అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.
హోమ్ పేజీలో "క్లిక్ ఫర్ బీమా సఖి" ఎంపికపై క్లిక్ చేయండి.
దరఖాస్తు ఫామ్‌లో మీ వివరాలను సరిగ్గా నమోదు చేయండి.
అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి, ఫామ్‌ను సమర్పించండి.
సమీపంలోని LIC బ్రాంచ్ ఆఫీసులో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎవరు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులు?
ప్రస్తుతం LIC ఏజెంట్లుగా లేదా ఉద్యోగులుగా పనిచేస్తున్నవారు, వారి బంధువులు
రిటైర్డ్ LIC ఉద్యోగులు, మాజీ ఏజెంట్లు.

# బంగారం ధరలపై బిగ్ న్యూస్..

# ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్.. ఇక నుంచి..





గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ గోల్డ్ బాండ్స్‌లో పెట్టుబడులు పెట్టేవారికి అలర్ట్. ఏప్రిల్ 1 నుంచి సెబీ కొత్త వ్షుర్పులు చేయనుంది. వీటి గురించి ఇన్వెస్టర్లు తెలుసుకోవాల్సిన అవసరముంది. కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ఎలాంటి మార్పులు రానున్నాయో ఇప్పుడు చూద్దాం. డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడి పెడుతున్నారా..? గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా..? లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడుతున్నారా..? అయితే మీకో అలర్ట్.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(రాజుదీ×) కొత్త నిబంధనలను అమలు చేయనుంది. గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్‌లో ఉండే గోల్డ్, సిల్వర్ ధరలను లెక్కగట్టే విధానంలో సెబీ మార్పులకు శ్రీకారం చుట్టింది. పెట్టుబడిదారులకు పారదర్శకత, స్పష్టత అందించేందుకు సెబీ ఈ మార్పులు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ఈ మార్పులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. వీటి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

**ధరలను నిర్ణయించే విధానంలో మార్పులు**

ఇక నుంచి గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ ధరలను నిర్ణయించే విధానంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ ధరల ప్రకారం వీటి విలువను లెక్కగట్టేవారు. కానీ ఇక నుంచి ఈ నిబంధనల్లో సెబీ మార్పులు చేసింది. ఇక నుంచి భారత బులియన్ మార్కెట్ స్పాట్ ధరల ప్రకారం ధరలను నిర్ణయించనున్నారు. భారత గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు, ఎంసీఎక్స్‌లోని ధరలను పరిగణలోకి తీసుకుని వాటి ఆధారంగా లెక్కిస్తారు. ఇప్పటివరకు లండన్ మార్కెట్ ఆధారంగా తీసుకోవడం వల్ల దేశీయ మార్కెట్ ధరలతో పోలిస్తే తేడాలు ఉంటున్నాయి. దీంతో దేశీయ మార్కెట్లకు తగ్గట్లుగా ధరలు ఉండేందుకు సెబీ ఈ నిర్ణయాలు తీసుకుంది.

**ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి..**

పెట్టుబడిదారులకు పారదర్శకతను అందించడం, మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో దేశీయ మార్కెట్ ధోరణులు ఖచ్చితంగా ప్రతిబింబించేలా చూడటంలో భాగంగా సెబీ ఈ రూల్స్ తీసుకొచ్చింది. ఈ నిర్ణయం 2025లో భారీగా నిధుల ప్రవాహాన్ని అందుకున్న బంగారం, వెండి జుఖీలతో పాటు కమోడిటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్లలో ధర నిర్ణయాలపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు నమ్ముతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ అడ్వైజరీ కమిటీలో చర్చించిన అనంతరం లండన్ మార్కెట్ నుంచి దేశీయ మార్కెట్‌కు మార్చాలని సెబీ నిర్ణయించింది. దేశీయ స్పాట్ ధరను నిర్ణయించడానికి మారకపు రేట్లు, కస్టమ్స్ సుంకం, రవాణా ఖర్చులు, పన్నులు, ఇతర స్థానిక సర్దుబాట్లు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. కొత్త వ్యవస్థ ఈ అనవసరమైన సంక్లిష్ట ప్రక్రియను తొలగిస్తుందని, వాల్యుయేషన్‌ను మరింత పారదర్శకంగా సరళంగా చేస్తుందని సెబీ భావిస్తోంది. ఈ నిర్ణయం డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడి పెట్టేవారికి సానుకూలంగా ఉండనుంది.




# విష్ణు విన్యాసం మూవీ లీక్ అందుకే త్వరగా విడుదల చేశాం

'విష్ణు విన్యాసం' మూవీ లీక్ అవడం వల్ల చాలా విషయాలు జరిగాయని అందుకే వారం గ్యాప్‌తో తన రెండు సినిమాలు విడుదల చేయాల్సి వచ్చిందని శ్రీవిష్ణు తెలిపారు. ఆయన కథానాయకుడిగా యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో రూపొందిన కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. నయన్ సారిక కథానాయిక. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ చక్కటి వినోదాన్ని పంచుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీవిష్ణు మాట్లాడారు. 'సినిమా లీక్ అవడం వల్ల షూటింగ్ హడావుడిగా అయిందన్నారు. స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా' అని అడగ్గా, 20 రోజుల పనిని ఏడు రోజుల్లో రాత్రి, పగలూ విరామం లేకుండా చేయాల్సి వచ్చింది. టీమ్ అంతా సహకారం అందించారు. అలా చేస్తేనే ఈ టైమ్‌కు రాగలిగాం. పూర్తి ఎ÷-లానింగ్ లేకుండా ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాల్సి వచ్చింది. దానివల్లే రెండు సినిమాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. చెన్నై నుంచి ఈ సినిమాను లీక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. దీనిపై కేసు నడుస్తోంది. మా నిర్మాతని బ్లాక్ మెయిల్ చేశారు. ఆయనను బెదిరిస్తూ వాళ్లు పెట్టిన సందేశాలు, ఛాంబర్‌కు మేము చేసిన ఫిర్యాదులు అన్నీ మా దగ్గర ఉన్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాలి. ప్రతి రీల్‌కు నిర్మాతను బ్లాక్ మెయిల్ చేశారు. విడుదల ముందురోజు వరకూ ఇదంతా జరిగింది. ఆ విషయంలో నిర్మాత చాలా ఇబ్బందిపడ్డారు. అలాగని మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు' అని శ్రీవిష్ణు తెలిపారు.నిర్మాత సుమంత్ నాయుడు మాట్లాడుతూ.. 'వరుసగా ఈ సినిమాకు సంబంధించిన వీడియోలను నాకు పంపారు. ఆ సందేశాలు చూడగానే నా భవిష్యత్ కళ్ల ముందు కనపడింది. మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు వెళ్లిపోయాయి. మాకు సినిమా క్లిప్‌లను పంపిన నెంబర్‌ను ట్రేస్ చేశాం. ఆ తర్వాత ఛాంబర్‌లో ఫిర్యాదు చేశాం. చాలా మానసిక క్షోభ అనుభవించాం. పరిస్థితి అదుపు తప్పడంతోనే మిగిలిన షూటింగ్ వేగంగా పూర్తి చేసి, ఈ సినిమాను తీసుకురావాల్సి వచ్చింది. అంతేకానీ, 'మృత్యుంజయ్' మూవీకి పోటీగా దీన్ని విడుదల చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. ఆ చిత్ర నిర్మాత పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా అని అన్నారు.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది.ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.




# సోలో ట్రిప్.. మీరేంటో చెబుతుంది

జీవితంలో మీరు ఒక్కసారైనా సోలో ట్రిప్ చేయకపోతే.. నిజంగా మీకేది ఇష్టమో అనేది తెలియదంటోంది నటి షాలినీ పాండే. 'అర్జున్‌రెడ్డి' చిత్రంతో అందర్నీ ఆకర్షించిన ఈమె గతేడాది ఓటీటీలో 'డబ్బా కార్టెల్' సిరీస్‌తో ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'బంద్‌వాలే' సిరీస్‌తో అమెజాన్ ప్రైమ్ వేదికగా సందడి చేస్తోంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. "నటిగా నా పని ఒక పాత్రను పోషించి దానిని వాస్తవంగా చూపిస్తూ తెరపై అలరించడం. కానీ, నిజజీవితం గురించి నేను చాలా విషయాలను తెలుసుకోవాలనుకుంటాను. దాని కోసం చిన్న చిన్న గ్రామాలకు సోలో ట్రిప్పులు వెళుతుంటాను. జీవితంలో ఒక్కసారైనా సోలో ట్రిప్ చేయాలి. అలా చేయకపోతే.. నిజంగా మీ ఇష్టాలు ఏంటనేది మీకు తెలియవు. మీరు ఎవరితోనైనా ఉన్నప్పుడు ప్రతిదాని గురించి అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. కానీ, ఎవరులేని సందర్భాల్లో మీతో మీరు ఉండగలరా? మీకు మీరంటే ఇష్టమేనా? అనేది కూడా తెలుసుకోవాలి. అలాంటప్పుడు ఆ ఒక్క ఒంటరి ప్రయాణం చేసినప్పుడు మిమ్మల్ని మీరు గ్రహిస్తారు. ప్రయాణం జీవితంలో మార్పులు తెస్తుంది. అపరిచితులను కలవడం.. వెళ్లిన ప్రదేశాల గురించి తెలుసుకుని స్థానికుల దృష్టితో వాటిని చూడటం. అలా మనమెవరో తెలియకపోయినా అక్కడి వాళ్లు పంచే ఆత్మీయత చాలా మంచి అనుభూతినిస్తుంది. వ్యక్తులతో సంభాషించడం, నగరాలను అన్వేషిస్తూ సంస్కృతిని అర్థంచేసుకోవడం భిన్నమైన ప్రయాణం. అందరికీ ఇలా అనిపిస్తుందో లేదో కానీ, నాకు మాత్రం ట్రిప్ తర్వాత నన్ను నేను బాగా తెలుసుకున్నాననే భావనకలుగుతుంద"ని చెప్పుకొచ్చింది.





# హిందీ అగ్ర హీరో సరసన మీనాక్షి?

తెలుగులో అగ్రకథానాయకులతోపాటు యువ హీరోల సరసన నటిస్తూ వరుస విజయాలతో జోరుమీదుంది హీరోయిన్ మీనాక్షి చౌదరి. ముగ్గుల పండక్కి 'అనగనగా ఒక రాజు' సినిమాలో చారులతగా కనిపించి.. ఈ ఏడాదిని మంచి విజయంతో ఆరంభించిందీ భామ. తాజాగా ఆమె బాలీవుడ్ అగ్రహీరో అక్షయ్ కుమార్‌తో జంట కట్టనుందట. ప్రియదర్శన్ దర్శకత్వంలో 2006లో విడుదలైన కామెడీ థ్రిల్లర్ 'భాగమ్ భాగ్' సినిమా సీక్వెల్‌లో ఆమె కనిపించనుందని బాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.
"ప్రియదర్శన్ ప్రస్తుతం అక్షయ్‌కి సంబంధించిన మూడు చిత్రాలను తెరకెక్కించే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పుడాయన రూపొందిచాలనుకున్న 'భాగమ్ భాగ్' సీక్వెల్ బాధ్యతల్ని రాజ్ శాండిల్యకు అప్పగించారు. అక్షయ్ హీరోగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో మీనాక్షి చౌదరి, 'ధురంధర్' సినిమాలో ప్రత్యేక గీతంలో అలరించిన ఆయేషా ఖాన్‌ను కథానాయికలుగా నటించనున్నార"ని హిందీ చిత్రవర్గాల సమాచారం. మీనాక్షి ప్రస్తుతం హీరో నాగచైతన్య నటిస్తున్న 'వృషకర్మ' సినిమాతో బిజీగా ఉంది.

# మార్చి 6న మృత్యుంజయ విడుదల




టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్నేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది




# దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హమ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ  వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com